


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 30 సెప్టెంబర్ 2025 పేజీలు 17


### సంస్కృతి–సంప్రదాయాలకు ప్రతీక...

# బతుకమ్మ పండుగ ఉత్సవాలు

### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃతెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ,ఔన్నత్యానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో బతుకమ్మ పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి పాల్గొని ప్రత్యేకంగా గౌరి పూజ నిర్వహించి,తోటి మహిళా ఉద్యోగిణులతోకల్సి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ ప్రకృతితో ముడిపడి ఉన్న ఒక ప్రత్యేకమైన పూల పండుగఅని ఆమె చెప్పారు. బతుకమ్మలను అందంగా పేర్చిన మహిళా అధికారులు,ఉద్యోగులకు బతుకమ్మ పండుగ శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. వెంకటాచారి, సి.పి.ఓ. డా. సురేందర్,బి.సి. సంక్షేమ అధికారి జి. ఆశన్న, వివిధ శాఖల మహిళా అధికారిణులు,వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఆకలి బాధలు లేని హైదరాబాద్ లక్ష్యంగా

# ఇందిరమ్మ క్యాంటీన్‌లు

- మంత్రి పొన్నం ప్రభాకర్
- గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 150 ఇందిరమ్మ క్యాంటీన్‌లు ప్రారంభించబోతున్నాం : మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- మోతినగర్, ఖైరతాబాద్ మింట్ క్యాంపస్‌లో ఇందిరమ్మ క్యాంటీన్‌ల ప్రారంభం
- ఒక్కో వ్యక్తిపై నెలకు రూ.3 వేల మేర తగ్గనున్న ఆర్థిక భారం



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): గరీబి హటావో అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేసిన ఇందిరమ్మ స్ఫూర్తితో.... ఆకలి బాధలు లేని హైదరాబాద్ లక్ష్యంగా ఇందిరమ్మ క్యాంటీన్ లు ఏర్పాటు చేసామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.సోమవారం జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఇందిరమ్మ క్యాంటీన్ లను మోతినగర్, ఖైరతాబాద్ మింట్ క్యాంపస్ లో ప్రారంభించారు. ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ , జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, జోనల్ కమిషనర్ లు బోర్కడే హేమంత్ సహదేవ్ రావు , అనురాగ్ జయంతి, అదనపు కమిషనర్ లు రఘు ప్రసాద్, పంకజ, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు.ఈ క్యాంటీన్ లలో లబ్ధిదారులకు సబ్సిడీతో అల్పాహారం రూ.5, భోజనం రూ.5 కు

మిగతా 2లో

### బాకీ కార్డుతో

# రేవంత్ సర్కార్ భరతం పడతాం

- కాంగ్రెస్ అభయహస్తం.. ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తం
- రోమ్ తగలబడుతుంటే నీరోలా రేవంత్ రెడ్డి తీరు
- గల్లీ నుంచి ఢిల్లీ దాకా గులాబీదే హవా..
- ఎన్నికలు ఎప్పుడొొచ్చినా బీఆర్ఎస్‌దే విజయం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన టీడీపీ సీనియర్ నేత ప్రదీప్ చౌదరి




సిటీబ్యూరో, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ మోసాలను ఎండగ ట్టేందుకు ప్రారంభించిన 'బాకీ కార్డు' ఉద్యమమే రేవంత్ సర్కార్‌ను భరతం పట్టే బ్రహ్మాస్త్రమన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. గల్లీ ఎన్నికలైనా, ఢిల్లీ ఎన్ని కలైనా గెలిచేది బీఆర్ఎస్ పార్టీయేనని, తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్య మంత్రిగా కోరుకుం టున్నాయ న్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరి, కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్, తాము ఇచ్చిన

మిగతా 2లో

# హైటెక్స్‌లో 15 వేల మందితో బీజేపీ మెగా ఈవెంట్!

### ఏర్పాట్లను పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



మాదాపూర్,మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో భారీ కార్యక్రమానికి రంగం సిద్ధం చేసింది. నేడు దాదాపు 15 వేల మంది కార్యకర్తలు, ప్రజల సమక్షంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జీవిత కథ ఆధారంగా రూపొందించిన 'మేరా దేశ్ పహలే: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ నరేంద్ర మోదీ' పేరుతో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించనుంది.ఈ మెగా కార్యక్రమం ఏర్పాట్ల పనులను కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గౌతమ్ జీ, ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గం ఇంచార్జి రవికుమార్ యాదవ్ లు సోమవారం హైటెక్స్‌లో పరిశీలించారు. వేదిక, భద్రతా ఏర్పాట్లు, సాంకేతిక అంశాలపై సంతృప్తి వ్యక్తం చేసిన నేతలు, కార్యక్రమాన్ని అద్భుతంగా విజయవంతం చేయా లని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో పార్టీ బలోపే తానికి, ప్రజల్లో జాతీయ భావాన్ని పెంపొందించడానికి ఈ కార్యక్రమం కీలకం కానుందని పేర్కొన్నారు.

మిగతా 2లో

# బాకీ కార్డుతో రేవంత్ సర్కార్ భరతం పడతాం

**మొదటి పేజీ తరువాయి :**
హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారని కానీ ప్రజలకు అన్నీ గుర్తున్నాయన్నారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామన్నారు. కాంగ్రెస్ అభయహస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పతనాన్ని శాసిస్తుందన్నారు. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించుకున్నట్టుగా, హైదరాబాద్ నగరం సమస్యలతో ఆగమాగం అవుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త నగరం కడతానంటూ ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ అసమర్థతతో హైదరాబాద్‌లో చెత్త తీసేవారు కరువయ్యారని, డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, వీధి దీపాలు వెలగడం లేదని మండిపడ్డారు. ఉన్న నగరాన్ని ఉద్ధరించలేని వారు కొత్త నగరం కడతామని ఫోజులు కొట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పేర్చలేదని, కనీసం ఉన్న రోడ్లను కూడా సరిగా నిర్వహించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు, మహిళలు, వృద్ధులు, నిరుద్యోగులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఎరువుల కోసం రైతులు యుద్ధాలు చేసే దుస్థితి ఉండేదని, నేడు మళ్లీ అవే రోజులు దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల కోసం క్యూలైన్లలో



చెప్పులు పెట్టే, ప్రాణాలు కోల్పోయే దారుణ పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని, తిరిగి కేసీఆర్ నాయకత్వాన్ని ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న మాగంటి గోపినాథ్ నాయకత్వంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కలేదని గుర్తుచేశారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఆయన సతీమణి మాగంటి సునీతను ప్రజలు బంపర్ మెజారిటీతో గెలిపించడం ఖాయమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రదీప్ చౌదరి వంటి ప్రజాబలం ఉన్న నాయకుల చేరికతో బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. తెలుగువారి ఖ్యాతిని యావత్ భారతదేశానికి చాటిచెప్పింది ఎన్టీఆర్ అయితే, తెలంగాణ అస్తిత్వ పతాకాన్ని, సత్తాను హిమాలయాల స్థాయిలో ఎగరేసింది కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. 14 ఏళ్లు అలుపెరగని పోరాటం చేసి సాధించుకున్న రాష్ట్రాన్ని, పదేళ్ల పాలనలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు.

## హైటెక్స్‌లో 15 వేల మందితో బీజేపీ మెగా ఈవెంట్!



**మొదటి పేజీ తరువాయి :** ప్రధాని మోదీ అనుసరిస్తున్న విధానాలు, పేదల సంక్షేమం కోసం ఆయన తీసుకున్న నిర్ణయాలను ఈ ప్రదర్శనలో వివరిస్తారని, ఇది కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దాదాపు 15,000 మందికి పైగా పాల్గొనే అవకాశం ఉన్న ఈ భారీ కార్యక్రమం ద్వారా తెలంగాణలో బీజేపీ శ్రేణులను మరింత బలోపేతం చేసి రాష్ట్ర రాజకీయాలపై తన ప్రభావాన్ని పెంచుకోవాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రదర్శన ద్వారా మోదీ వ్యక్తిగత జీవితం నుంచి దేశభక్తి మరియు 'దేశమే ప్రథమం' అనే భావనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడానికి పార్టీ సిద్ధమవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా సేవా పక్షం కన్వీనర్ రాధాకృష్ణ యాదవ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్, రంగారెడ్డి జిల్లా బీజేపీ పదాధికారుల తదితరులు పాల్గొన్నారు.

# ఆకలి బాధలు లేని హైదరాబాద్ లక్ష్యంగా ఇందిరమ్మ క్యాంటీన్‌లు



**మొదటి పేజీ తరువాయి :** అందించబడుతుంది. జీహెచ్ఎంసీ ఒక్కో అల్పాహారం పై రూ.14, భోజనంపై రూ.24.83 వెచ్చిసుంది. ప్రతి లబ్ధిదారునికి నెలకు సగటున సుమారు రూ.3 వేల వరకు ఆర్థిక ప్రయోజనం కలగనుంది. హరే కృష్ణ హరే రామ పౌండేషన్ వీటి నిర్వహణ బాధ్యతలు చూస్తుంది. ఇందిరమ్మ క్యాంటీన్ ల ద్వారా ఉదయం అందించే అల్పాహారం, మధ్యాహ్న భోజనంతో హైదరాబాద్ లో పేదలు, అడ్డా కూలీలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు, అల్పదాయ వర్గాల వారు, నిరుద్యోగులకు ప్రయోజనం కలగనుంది. ప్రారంభం అనంతరం మంత్రి, మేయర్, ఎంపీ, ఎమ్మెల్యే, జీహెచ్ఎంసీ అధికారులు లబ్ధిదారులకు స్వయంగా అల్పాహారం వడ్డించారు. పారిశుద్ధ్య కార్మికులు, లబ్ధిదా రులతో వారితో కలిసి భోజనం చేశారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. **మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..** గరీబి హటావో అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు ఇంది రమ్మ కృషి చేశారన్నారు. ప్రజల ఆశీస్సుల వల్ల ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తున్నామని చెప్పారు. ఒక్క హైదరాబాద్ నగరంలోని 60 వేలకు పైగా రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించామన్నారు. ఇందిరమ్మ స్పూర్తిగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇందిరమ్మ క్యాంటీన్ లను ప్రారంభించాం. ఇప్పటి నుంచి ఇందిరమ్మ క్యాంటీన్ లలో రూ.5కే అల్పాహారం కూడా అందిస్తామన్నారు. ప్రభుత్వానికి ఆర్థిక భారం పడుతున్నా పేదలకు నాణ్యమైన ఆహారం తక్కువ ధరకు అందిస్తామని అన్నారు. ఇందిరమ్మ స్పూర్తితో ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గృహ విద్యుత్, వడ్డీలేని రుణాలు అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అందించే ప్రయోజనాలను పొందేందుకు నగరంలోని ప్రతి మహిళ స్వయం సహాయక సంఘంలో సభ్యత్వం పొందాలన్నారు. అందరి సహకారంతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను పెంచుతున్నామని మంత్రి అన్నారు.
**మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ...** పేదలకు, అల్పాదాయ వర్గాలకు ఇందిరమ్మ క్యాంటీన్ లు ఎంతో ప్రయోజనకరమన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో త్వరలో 150 ఇందిరమ్మ క్యాంటీన్ లు ప్రారంభించబోతున్నామని తెలిపారు. మహిళలను ప్రోత్సహిస్తూ స్వయం సహాయక సంఘాలకు (SHG) క్యాంటీన్ లు కేటాయిస్తామని చెప్పారు. ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... మింట్ క్యాంపస్ లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ అందరికీ చేరువగా ఉందన్నారు. పేదలు, అల్పదాయ వర్గాలకు ప్రయోజనకారిగా ఉందన్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ.... ఇందిరమ్మ క్యాంటీన్ ల నిర్వహణ బాధ్యతలను స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని కోరారు.

## ప్రజా వాణికి వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు జిల్లా అధికారులు స్పందించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌:. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి తరలివచ్చి,తమ సమస్యలకు సంబంధించిన ఆర్జీలను, సత్వరమే జిల్లా అధికారులు స్పందించి పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టరు కదిరవన్ పలాని అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలనుంచి నేరుగా ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఏదుర్కొంటున్న వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి తక్షణమే పరిష్కరించేందుకు శాఖలవారిగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. వికలాంగులు,వయో వృద్ధులు వాట్సాప్ నెంబర్‌ద్వారా వచ్చే ఆర్జీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,సి.ఎం. ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తుల పురోగతిపై ఆమె సమీక్షించి, పెండింగ్‌లోఉన్న ఆర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి, వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజా వాణిలో మొత్తం 120 ఆర్జీలను ప్రజలు సమర్పించినట్లు,వాటిని సంబంధిత అధికారులకు పంపించి,వాటి పరిష్కరానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పి.డి. ఆశోక్ చక్రవర్తి, సి.పి.ఓ. డా. సురేందర్, డి.ఎం. అండ్ హెచ్.ఓ. డా. వెంకటి,బి.సి.,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ అధికారులు జి. ఆశన్న, కోటాజీ,ప్రవీణ్, ఇలియాస్ అహ్మద్ ,జి.ఎం. ఇండస్ట్రీస్ పవన్‌కుమార్, కలెక్టరేట్ ఇన్‌ఛార్జీ ఏ.ఓ. విజయలక్ష్మి,వికలాంగుల సంక్షేమ శాఖ ఏ.డి. రాజేందర్ తోపాటు వివిధ శాఖల అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో ఏర్పాటు చేసిన దుర్గామాత నవరాత్రి వేడుకల కార్యక్రమానికి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....శక్తి ఆరాధన ద్వారా భయం తొలగుతుంది.. అమ్మవారి ఆరాధనతో ధైర్యం పెరుగుతుందన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో.. ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో బతుకమ్మ, దసరా పండుగలు నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ గర్,తాజ్ నగర్,సోఫా కాలనీ సొసైటీ మాజీ అధ్యక్షుడు విఠల్, సీనియర్ నాయకులు సుమన్,విజయ్,మధు,సాయి, త్రినాథ్, శివ, ఈశ్వర్, దినేష్, మహిపాల్ రెడ్డి, కృష్ణ, చౌదరి, సంతోష్, రాములు నాయక్, భక్తులు స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి మండపాలను దర్శించుకున్న బీజేపీ నాయకులు మేకల కీర్తి హర్షకిరణ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్షకిరణ్ డివిజన్‌లోని పలు దుర్గాదేవి మండపాలను బీజేపీ నాయకులతో కలిసి దర్శించుకుని అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హన్మంతు ముదిరాజ్, ఓములు, శ్యామ్, వాణి, తదితరులు పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మ ఆలయంలో సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: దసరా శరన్నవరాత్రుల లో భాగంగా సోమవారం మధుర నగర్‌లోని శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో అమ్మవారు సరస్వతి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజల్లో భాగంగా కేరళ తంత్రి డాక్టర్ నరసింహ శాస్త్రి అతిథిగా విచ్చేసారు. మూల నక్షత్రం సందర్భంగా ఆలయంలో చండీ హోమం నిర్వహించారు.



# దివాళీ మిలన్ అన్నకూట్‌ను అందరూ నిర్వహించాలి

## తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దివాళీ సందర్భంగా అగర్వాల్ సమాజ్ అన్ని శాఖలు దివాళీ మిలన్ అన్నకూట్ కార్యక్రమం నిర్వహించాలని అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా సూచించారు. జోన్ల వారీగా నిర్వహిస్తే అనేక శాఖలు కలసి సమావేశమవుతాయని, సమాజ్ అధికారులు కూడా పాల్గొనాలని కోరారు. అగర్వాల్ సమాజ్ తెలంగాణ తృతీయ అత్యవసర ప్రత్యేక సాధారణ సభ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా అధ్యక్షతన సోమవారం జరిగింది. అగ్రసేన్ జయంతి సందర్భంగా నిర్వహించిన అన్ని కార్యక్రమాల గురించి ఈ సమావేశంలో చర్చించారు. సికింద్రాబాద్‌లోని క్లాసిక్ గార్డెన్స్ లో మహిళా ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించినందుకు ఋతు అగర్వాల్, ఆమె బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రెండు సంవత్సరాల్లో సభ్యుల సంఖ్య పెంచడం, ప్రివిలేజ్ కార్డ్ ప్రధాన ప్రాజెక్టులు అవుతాయని చెప్పారు. అన్ని శాఖలు దీనికి సహకరించాలని అభ్యర్థించారు. ఎవరికైనా సూచనలు లేదా ఫిర్యాదులు ఉంటే కార్యాలయంలో కానీ, ఇమెయిల్ ద్వారా తెలిపితే వెంటనే వాటిపై చర్య తీసుకుంటామన్నారు. మొదట మహారాజా శ్రీ అగ్రసేన్ పూజతో సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశం లో అగర్వాల్ సమాజ్ గౌరవ కార్యదర్శి వికాస్ కుమార్ కేశన్, ముఖుంద్ లాల్ అగర్వాల్ , శ్యామ్ సుందర్ అగర్వాల్ , రమేశ్ అగర్వాల్ , మహేష్ నరేతా, అడ్వకేట్ సురేష్ అగర్వాల్ , జయ్ కుమార్ అగ్రవాల్, సంజయ్ అగర్వాల్, పీయూష్ అగర్వాల్ , సుభాష్ గార్గ్, దౌలత్ నర్సింహ్‌పురియా, దినేష్ నర్సింహ్‌పురియా, అశోక్ బన్సాల్, లక్ష్మీనారాయణ అగర్వాల్ , అమిత్ అగర్వాల్, నవీన్ కుమార్ అగర్వాల్ , సర్లా



షా, రాజేష్ గోయల్ తదితరులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. మురళీనగర్ శాఖ ఆధ్వర్యంలో విజయవంతమైన జయంతి నిర్వహణకు తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తాని సన్మానించారు.క్రీడా కమిటీ ఛైర్మన్ రమేశ్ అగ్రవాల్ అగర్వాల్ వారి బృందం, అలాగే అగర్వాల్ సమాజ్ మానసరోవర్ సికింద్రాబాద్ శాఖ ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ స్టేడియంలో బ్యాడ్మింటన్ పోటీలను, అగర్వాల్ సమాజ్ బ్యాంక్వెట్ హాల్‌లో చెస్, క్యారమ్ పోటీలు నిర్వహించగా సమాజంలోని ప్రతి వర్గానికి చెందిన సభ్యులు పాల్గొన్నారని, విజయవంతమైన కార్యక్రమానికి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా ఈ సంవత్సరం 5149 వి మహారాజా అగ్రసేన్ జయంతి మహోత్సవాన్ని విజయవంతం చేసినందుకు అన్ని శాఖల పదవాధికారులు, కేంద్ర కమిటీ సభ్యులు, నిర్వాహక మండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జయంతి ప్రధాన కార్యక్రమంలో డాక్టర్ కుమార్ విశ్వాస్ కవిసమ్మేళనం, దాండియా విజయవంతంగా నిర్వహించారని, అందులో సమాజ్ సభ్యులందరూ ఆనందంగా పాల్గొన్నారని తెలిపారు

# మాధవ నగర్ కాలనీలో ఘనంగా అమ్మవారికి పూజా కార్యక్రమాలు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీలో జై భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రులు సందర్భంగా ఎనిమిదవ రోజు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. హోమము మరియు అన్న ప్రసాద కార్యక్రమం తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ కరుణాకర్ రెడ్డి ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమంలో లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు, లింగాల దశరథ్ గౌడ్ , ముద్దగోని మనీష్ గౌడ్, చీర శ్రీనివాస్ ,గోపాల్ ముదిరాజ్ ,యమ్మ భాష, బత్తుల శ్రీనివాస్ రెడ్డి,గోగు శేఖర్ రెడ్డి, ఊరుకొండ రమాదేవి ,అమలా ముదిరాజ్ , దుర్గా నగర్ కాలనీ డిఫెన్స్ కాలనీ, లక్ష్మీ గణేష్ నగర్ కాలనీ, కర్మన్ఘాట్ ,శుభోదయ కాలనీ మహిళా భక్తులు మరియు జై భవాని ఉత్సవ్ కమిటీ సభ్యులు రంజిత్ గుప్తా ,భావేష్ కుమార్ ,అర్జున్ ,వంశీ ,మనోహర్, శేఖర్ రెడ్డి, గోలు వాసు ,చైతన్య రెడ్డి ,వంశీ, దీపక్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

# అపోలో హాస్పిటల్స్‌లో చిన్నారులకు చిత్రలేఖన పోటీ, సీపీఆర్ శిక్షణ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా అపోలో హాస్పిటల్స్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులతో చిత్రలేఖన పోటీ, సీపీఆర్ (కార్డియో పల్మనరీ రీసస్సిటేషన్) శిక్షణను అందించారు.నగరంలోని పలు పాఠశాలల నుండి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. "డోంట్ మిస్ ఎ బీట్", "హెల్తీ హార్ట్, హ్యాపీ లైఫ్","మై హార్ట్, మై రెస్పాన్స్‌బిలిటీ" వంటి థీమ్స్‌పై విద్యార్థులు తమ సృజనాత్మకతను రంగులతో వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ కార్డియాక్ బృందం విద్యార్థులకు ప్రాక్టికల్‌గా సీపీఆర్ నేర్పారు. అత్యవసర సమయంలో ప్రాణ రక్షణ చర్యలు ఎలా చేయాలో వివరించారు. అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీత రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ, యువతలో గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయి. చిన్న వయసులోనే అవగాహన కలిగించడం, అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ నేర్పడం సమాజానికి మేలుకలిగిస్తుంది"అన్నారు.అపోలో హాస్పిటల్స్ తెలంగాణ రీజియన్ సీఈఓ తేజస్వి రావు వీరపల్లి మాట్లాడుతూ,"చికిత్స మాత్రమే కాకుండా నివారణ,అవగాహన,ప్రాణ రక్షణ నైపుణ్యాలపై కూడా అపోలో కట్టుబడి ఉందన్నారు. అపోలో హాస్పిటల్స్ జూబ్లీహిల్స్ డీఎంఎస్ డాక్టర్ రవీంద్ర బాబు అన్నం మాట్లాడుతూ, "హార్ట్ హెల్త్, సీపీఆర్ విద్యార్థులకు నేర్పడం ద్వారా భవిష్యత్తు ఆరోగ్యవంతంగా, సురక్షితంగా ఉంటుంది" అని తెలిపారు. విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు .అన్ని పాల్గొన్న వారికి ప్రోత్సాహక బహుమతులు ఇచ్చారు.తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు అపోలో హాస్పిటల్స్ ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రశంసించారు.

# శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా సరస్వతీ దేవి పూజ



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ శ్రీకృష్ణా నగర్ లోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో సరస్వతి దేవి పూజను నిర్వహించారు. శరన్నవరాత్రులలో ఎనిమిదవ రోజు జగన్మాత చదువుల తల్లి సరస్వతీ రూపంలో దర్శనమిచ్చే రోజు. విద్యా ఏదైనా సరస్వతీ దేవి జ్ఞానానికి ప్రతీక. పాఠశాలలో ఎంతో వైభవంగా సరస్వతి దేవి పూజను నిర్వహించారు. ఈ పూజలో పాఠశాల వ్యవస్థాపకులు శిరీష భవాని శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# నేడు శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీ మతే గోమాత పుస్తకావిష్కరణ

## కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని ఆహ్వానించిన వనస్థలిపురం భక్త సమాజం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి వైదేహినగర్‌లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో ఈనెల 30వ తేదీ మంగళవారం సాయంత్రం గో స్వామి డాక్టర్ ఎన్. గోపాలక్రిష్ణ రచించిన శ్రీమతే గో మాత పుస్తకావిష్కరణ కార్యక్రమం జరుగనుంది. ఈ మేరకు పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలంటు వనస్థలిపురం భక్త సమాజం వారు కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని ఆహ్వానిస్తు బాలాజీనాయుడు తదితర ప్రముఖుల సమక్షంలో ఆహ్వాన పత్రిక అందజేశారు. మంగళవారం సాయంత్రం జరిగే శ్రీ మతే గో మాత పుస్తకావిష్కరణ కార్యక్రమానికి అధిక సంఖ్యలో కాలనీల వాసులు, భక్తులు, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వనస్థలిపుర ం భక్త సమాజం అధ్యక్షులు సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి కోరారు.






ఇందిరమ్మ క్యాంటీన్ ప్రారంభోత్సవ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నటువంటి "ఇందిరమ్మ క్యాంటీన్" ను మింట్ కాంపౌండ్‌లో హైద రాబాద్ ఇన్చార్జి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, జిహెచ్ఎంసి కమిషనర్ కన్నన్ తో కలిసి ప్రారంభించిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఖైరతాబాద్ డివిజన్ పి. విజయ రెడ్డి. కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల తో పాటు, కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**మేజర్ న్యూస్/ హైదరాబాద్**

# అఖిల భారత విశ్వకర్మ మహాసభ ఆధ్వర్యంలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

## ఉయ్యాల పాటలు, దాండియా నృత్యాలతో సందడిగా మారిన రవీంద్రభారతి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅఖిల భారత విశ్వకర్మ మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి రవీంద్రభారతిలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. పెద్ద ఎత్తున మహిళలు తెలంగాణ సాంప్రదాయంలో పూల మధ్యలో గౌరమ్మని బతుకమ్మలో పేర్చి చక్కగా సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా చక్కటి ఆట పాటలతో పూలని పూజిస్తూ బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దైవజ్ఞశర్మ, తెలంగాణ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, బిసి జెఎసి కుల సంఘాల చైర్మన్ కుందారం గణేష్‌చారి, బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ కులకచర్ల శ్రీనివాస్, అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, కోశాధికారి అవంచి మురళి, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గుండోజు గంగాధర్, హైదరాబాద్ అధ్యక్షుడు కమ్మరి మహేష్,



మహిళా వర్కింగ్ ప్రసిడెంట్ కౌలె తేజస్వి, మహిళా గౌరవాధ్యక్షురాలు పట్నాల సావిత్రి, ఉపాధ్యక్షురాలు ఇంద్రాల అశ్విని, కార్యదర్శి బోనాల ఇందిర, సలహాదారులు కనపర్తి లక్ష్మన్, కౌలె అభిషేక్, సత్యనారాయణచారి, నాగచారి, లోకనాథం, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి

## కార్పొరేటర్ శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని హైదర్ నగర్ కార్పొరేటర్ శ్రీనివాసరావు అధికారులు సూచించారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ లో సుమారు 60.00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం కాలనీ వాసులతో కలసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ఆదిత్య నగర్ హైటెన్షన్ లైన్ సి సి రోడ్ పనులు మొదలు పెట్టామని, విజయదశమి సెలవులలో ట్రాఫిక్ తక్కువ ఉండటం వలన త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలానే పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నామన్నారు. అదేవిధంగా సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లుగా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని నార్నె శ్రీనివాసరావు పేర్కొన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# దసరా సందర్భంగా.. దివ్యాంగ కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దసరా పండుగ సందర్భంగా సురభి వారధి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వరరావు ఆధ్వర్యం లో 10 మంది దివ్యాంగ కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ఈ కార్యక్రమానికి దాతలు జె.అన్నపూర్ణ, ఎస్.సుబ్రహ్మణ్యం (సింగపూర్) ఆర్థిక సహాయం అందజేశారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి కుటుంబానికి దాదాపు 25 రకాల కిరాణా సరుకులు ఒక్కొక్కరికి రూ 2000 ఖరీదైన (మొత్తం 10 మందికి రూ 20,000 ) బియ్యం 10 కిలోలు, కందిపప్పు, టెమరిండ్, వీట్ రవ్వ, ఉప్మా రవ్వ, పోహా, వీట్ ఫ్లోర్, చక్కెర, ఉప్పు, ఆయిల్, సర్ఫ్, రిన్, విమ్, సబ్బులు, పల్లి, మిర్చి పౌడర్, పసుపు పౌడర్, ధనియా పౌడర్, పుట్నాల్, ఎర్ర మిర పకాయ మరియు టీ పొడి తదితర కిరాణా సరుకులు అందించామని ఆయన చెప్పారు. గత కొన్ని సంవత్సరాలుగా సురభి వారధి ఫౌండేషన్ తరుపున ఇలాంటి సేవా కార్యక్ర మాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటు వంటి సత్ కార్యాలకి దాతలు ముందుకు వచ్చి తమ వంతు ఆర్థిక సహాయం అంద జేసి, కార్యక్రమాల నిర్వహణలో మీ వంతు సహకారం అందజేయాలని ఆయన కోరారు. దాతలు తమకు అందించే ఆర్థిక సహాయం తో వారి తరపున అనాధ ఆశ్రమాల పిల్లల కు, పెద్దలకు భోజన వసతి, నూతన దుస్తు లు పంపిణీ, ఆరోగ్య సంబంధిత విషయాలకు వినియోగిస్తామన్నారు. ప్రాథమిక అవసరా లు సరిగా లేని వారు ఎంతో మంది సమాజం లో ఎంతో మంది ఉన్నారని, దాతలు సహక రిస్తే



భవిష్యత్ లో కూడా తమ సేవా సంస్థ ఇలాంటి సేవా కార్యక్రమాలతో పేద ప్రజలకు మరిన్ని సేవలందిస్తూ ముందుకు వెళుతుం దని డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వర రావు తెలి పారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, దివ్య, చైతన్య, సందీప్ తదితరులు పాల్గొన్నారు

# మై కార్స్ ఎన్ఎస్. ఎంటర్ ప్రైజెస్ దినదినాభివృద్ధి చెందాలి

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కొంపల్లి మేజర్ న్యూస్ : మై కార్స్ ఎన్. ఎస్. ఎంటర్ ప్రైజెస్ ప్రజల మన్ననలు చరగొంటూ దినదినాభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. సోమవారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ప్రగతీ నగర్ కాకతీయ హిల్స్ చౌరస్తా లో సాయి కుమార్ కొణతం, నవీన్ గుంటుపల్లిల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మై కార్జ్ కార్ డిటైలింగ్ స్టోర్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెరుగుతున్న వాహనాలకు అనుగుణంగా వాహనదారులకు విశేషమైన సేవలను అందిస్తూ మై కార్జ్ మంచి ఆదరణ, పేరును సంపాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు అజయ్ చౌదరి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాంబశివ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు స్టాలిన్ రెడ్డి, జశ్వంత్, బిక్షపతి, చంద్రయ్య, రాం



నర్సయ్య, కురుమూర్తి, ఆంజనేయులు, నర్సింగ్ రావు, స్వామి, మహిళా నాయకురాలు లలితా రెడ్డి, కృష్ణ మంజరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసం



కర్మన్ ఘాట్ , మేజర్ న్యూస్ : కర్మన్ ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ స్వామి దేవాలయం శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. శుభదినం కావడంతో చిన్నారులకు అక్షరాభ్యాస పూజలు నిర్వహించడానికి తల్లిదండ్రులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అక్షరాభ్యాసం తర్వాత భక్తులు అమ్మవారిని దర్శించుకుని, ఓడి బియ్యం, కానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. "సరస్వతీ నమో నమః" నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది..ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా హోమాలు, అభిషేకములు, అలంకరణలు, అక్షరాభ్యాసములు, వాహన పూజల నిర్వహణ వద్ద, ప్రసాదముల తయరీ వద్ద ఆలయ కార్యనిర్వహణాధికారి యన్. లావణ్య, పాలక మండలి చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి, ధర్మకర్తలు తోకటి కిరణ్ కుమార్, కొండ్ర సంతోష్ కుమార్, బండిగారి శ్రీనివాస్ గౌడ్, పూల నాగరాజు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# యుక్తవయస్సులో వచ్చే గుండె జబ్బులకు చెక్ : డాక్టర్ సాయి సుధాకర్



అమీర్ పేట,మేజర్ న్యూస్:చిన్న చిన్న పరీక్షలతో యుక్త వయస్సులో వచ్చే గుండె జబ్బులను అరికట్టవచ్చు అని డాక్టర్ సాయి సుధాకర్ తెలిపారు.వరల్డ్ హార్ట్ డే సందర్భంగా సోమవారం గ్లెనిగల్స్ హాస్పిటల్లో డైరెక్టర్ క్యాథ్ ల్యాబ్ సర్వీసెస్ హెడ్ డాక్టర్ సాయి సుధాకర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేశారు.ఒత్తిడితో కూడిన జీవన శైలితో వృద్ధాప్యంలో ఎదురయ్యే గుండె జబ్బులు యుక్తవయస్సులో యువత ఎదుర్కొంటున్నారని,శారీరక శ్రమ,అసమతుల్య ఆహారం,ఒబేసిటి, డయాబెటీస్ వంటి కారణాలతో గుండె సంబంధ సమస్యలు పెరుగుతున్నాయన్నారు.ప్రాథమిక దశలో గుండె సంబంధ సమస్యలను గుర్తిస్తే ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇచ్చిన థీం డోంట్ మిస్ ఏ బీట్ – మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోండి అనే నినాదంతో గ్లెనిగల్స్ హాస్పిటల్లో ప్రత్యేక యాంజియోగ్రామ్ ప్యాకేజీని నెల రోజుల పాటు అందుబాటులోకి తీసుకువస్తున్నామని డాక్టర్ సాయి సుధాకర్ తెలిపారు.యువత ఒత్తిడికి దూరంగా ఉంటూ ప్రతి రోజు పది నిమిషాల వ్యాయామం చేస్తూ,పౌష్టిక ఆహారం తీసుకోవడంతో పాటు ఉప్పు,చెక్కర,ఆయిల్ తగిన మోతాదులో తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్లెనిగల్స్ హాస్పిటల్ కార్డియాక్ వాస్క్యులార్ సర్జన్ డాక్టర్ అజయ్ జోషి,ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పవన్ భట్నాగర్ తదితరులు పాల్గొన్నారు.

# టెంపెస్ట్ కి 'అడ్వర్టైజింగ్ ఏజెన్సీ ఆఫ్ ది ఇయర్' అవార్డు



అమీర్ పేట,మేజర్ న్యూస్: ప్రముఖ స్వతంత్ర క్రియేటివ్ ఏజెన్సీలలో ఒకటైన టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ కేవలం రెండు వారాల వ్యవధిలో వరుసగా జాతీయ పురస్కారాలను గెలుచుకుని తన విజయ పరంపరను కొనసాగిస్తోంది.ఈ విషయమై టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ మేనేజింగ్ డైరెక్టర్ తురాబ్ లక్డావాలా మాట్లాడుతూ గత వారం ప్రతిష్టాత్మక ఎంఏడీడీవైఎస్ 2025 అవార్డ్స్లో 'ఫాస్ట్ ఫ్యాషన్' ప్రచారానికి సిల్వర్ గెలుచుకున్న టెంపెస్ట్, తాజాగా పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీఆర్సీఐ) వారి చాణక్య అవార్డ్స్ 2025లో ఏకంగా అడ్వర్టైజింగ్ ఏజెన్సీ ఆఫ్ ది ఇయర్గా ఎంపికైందన్నారు.ఈ ప్రధాన పురస్కారంతో పాటు పీఆర్సీఐ అవార్డ్స్ 2025లో వివిధ విభాగాలలో 1 గోల్డ్, 4 సిల్వర్ అవార్డులను కూడా గెలుచుకుందని వెల్లడించారు.ఈ విజయాలన్నీ ప్రతి ప్రచారంలోనూ తమ పట్టుదల, నిజాయితీని ప్రతిబింబిస్తాయన్నారు.హైదరాబాద్,బెంగళూరు,పుణె,ముంబైలలో ఉన్న తమ నాలుగు కార్యాలయాలలో ఉన్న లోతైన సహకార సంస్కృతికి నిదర్శనమని వెల్లడించారు.

# జ్ఞానప్రదాత్రి.. సరస్వతీగా శారదాంబ



నల్లకుంట, మేజర్ న్యూస్: శ్రీ శారదా శరన్నవరాత్రి మహోత్స వాల్లో సోమవారం శంకరమఠం లోనీ శారదాంబ జ్ఞానాన్ని ప్రసాదిం చే చదువుల తల్లీ సరస్వతీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.పలువురు తల్లీ దండ్రులు చిన్నారులకు అక్షరా భ్యాసం జరిపించారు.నగరం నలు మూలలనుంచి వచ్చిన భక్తజనంతో శంకరమఠం ప్రాంగణం కిటకిటలా డింది. సాయంత్రం బ్రహ్మశ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యం దేవి భాగవతం పై భక్తజనరంజకంగా ప్రవ చించారు. అనంతరం జరిగిన వీణా వాద్య కచేరీ భక్తులను అలరించింది.ఈ కార్యక్రమంలో శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాసమూర్తి, పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# కులగణన నిర్ణయంతో దేశాన్ని ఆశ్చర్యపరిచిన ప్రధాని మోడీ

- అక్టోబర్ 12న విజయవాడలో ఓబీసీ సెమినార్
- దేశమంతట బీసీ ఉద్యమం రావాలి
- బీసీ భావజాలాన్ని బలోపేతం చేయాలి
- బీసీల అన్యాయం, రావలసిన వాటాలపై చర్చ జరగాలి
- బలమైన ఉద్యమాలతో చట్టసభల్లో రిజర్వేషన్ సాధించాలి
- కేంద్రంలో బీసీల మంత్రిత్వ శాఖ రావాలి
- ముఖ్యమైన ప్రాంతాల్లో జాతీయ బీసీ సెమినార్లు పెడతాం
- బిజెపి మోడీని ముందు పెట్టి బీసీలకు న్యాయం చేస్తుంది
- ఉద్యమాలతోనే రాష్ట్రంలో 42 శాతం సాధించాం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దేశమంతట బీసీ భావజాలాన్ని బలోపేతం చేయాలని, జన గణనలో కుల గణన చేస్తానని ప్రధాని మోడీ ప్రకటించి, అందరిని ఆశ్చర్యపరిచాడని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు , ఎంపీ ఆర్ కృష్ణయ్య అన్నారు. తెలంగాణ మాదిరి దేశమంతట బీసీ ఉద్యమాన్ని తెచ్చేందుకు అక్టోబర్ 12న విజయవాడలో జాతీయ ఓబిసి సెమినార్ నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ మేరకు ఆయన సోమవారం దక్షిణ భారత బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జబ్బాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జసత్యం, ఇతర బీసీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. దేశంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో జాతీయ ఓబీసీ సెమినార్లు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా విజయవాడ, మద్రాసు, హైదరాబాద్, బెంగుళూరు వంటి ప్రధాన నగరాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో బీసీల అన్యాయం, రావాల్సిన వాటాలపై చర్చిస్తామని అన్నారు. 76 ఏళ్లుగా బీసీల కుల గణన లేక రిజర్వేషన్లలో, బడ్జెట్, బ్యాంకు లోన్స్ , కార్పొరేట్ వ్యవస్థల్లో అన్యాయాలను ఎదుర్కొన్నామని తెలిపారు. బలమైన ఉద్యమాల ద్వారానే తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్లను సాధించామని చెప్పారు. ఇదే తరహా పోరాటం దేశమంతటా జరిగితే చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు సాధించడం పెద్ద కష్టమేమీ కాదని వెల్లడించారు. దేశమంతటా కులగణన జరిగితే, ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ లు 27 శాతం నుంచి 50 శాతానికి పెరుగుతాయని తెలిపారు. బిజెపి పార్టీ బీసీ ప్రధాని మోడీని ముందుపెట్టి, బీసీలకు న్యాయం చేసేందుకు పట్టుదలగా ముందుకు పోతుందని పేర్కొన్నారు. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో బీసీలకు మంచి రోజులు వస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం దేశంలో 27 మంది మంత్రులు, నలుగురు గవర్నర్లు, గిరిజన మహిళ రాష్ట్ర పతి, సుప్రీంకోర్టు హైకోర్టు చీఫ్ జడ్జెస్ వంటి ఉన్నత పదవులను బలహీన వర్గాల వారికే ఇచ్చాడని గుర్తు చేశారు. కేంద్రంలో బీసీల మంత్రిత్వ శాఖ, ప్రతి ఇంటికి రూ .25 లక్షలు, రెండు ఎకరాల భూమి, 16 లక్షల ఉద్యోగాల వంటి వాటి సాధనలో బీసీలంతా ఐక్యమై పోరాటాలు సాగించాలని కోరారు. విజయవాడలో జరగబోయే ఓబీసీ సెమినార్లో కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ప్రొఫెసర్లు ,మేధావులు, న్యాయ నిపుణులు, కుల సంఘాల నేతలు పాల్గొంటారని తెలిపారు. ఈ చర్చల్లో జరిగిన తీర్మానాలను తామంతా కలిసి ప్రధాని మోడీ కి అందజేసి బీసీల హక్కుల సాధనకు దోహదపడేలా చూస్తామని అన్నారు. ఈ సమావేశంలో బీసీ నేతలు రాజేందర్, మణికంఠ, పగిళ్ల సతీష్, భూపేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్‌కెడినగర్‌లో కటికరెడ్డి అరవింద్‌రెడ్డి నిర్మించిన శ్రీ లక్ష్మి నర్సింహ్మా స్వామి ముఖ ద్వారం ప్రారంభం

### అరవింద్‌రెడ్డి సేవలను కొనియాడిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి ఎస్‌కెడినగర్ కాలనీలో స్వర్గీయ కటికరెడ్డి కృష్ణారెడ్డి జ్ఞాపకార్ధం వారి కుమారుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి నిర్మించిన శ్రీ లక్ష్మి నర్సింహ్మా స్వామి దేవాలయం వారి ముఖ ద్వారం (ఆర్చ్) ని సోమవారం ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై విశేషంగా హాజరైన కాలనీల వాసులు, దేవాలయం కమిటి, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, అరవింద్‌రెడ్డి కుటుంబ సభ్యుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి వారి తండ్రి జ్ఞాపకార్ధం లక్షల రూపాయలు ఖర్చు పెట్టి అధ్బుతమైన దేవాలయం ముఖ ద్వారం నిర్మించడం సంతోషకరమన్నారు. సమాజ హితం కోరుతు తన వంతు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అరవింద్‌రెడ్డి స్పూర్తితో సామాజిక సేవకులు కాలనీల అభివృద్ధి, సంక్షేమం కోసం తమ వంతు సేవా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, వనస్థలిపురం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ అనిల్‌చౌదరి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుమన్‌గౌడ్, బుచ్చిరెడ్డి, సతీష్‌గౌడ్, ఉపాధ్యక్షులు సందడి సందీప్‌రెడ్డి, మనోజ్‌గౌరిశెట్టి, శ్రీనివాస్,నరేందర్‌గౌడ్, మునగాల రాఘవేందర్‌రావు, శ్రీ లక్ష్మి నర్సింహ్మా స్వామి టెంపుల్ కమిటి చైర్మన్ సోమిరెడ్డి, కన్వీనర్ వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యక్షులు కృష్ణారావు, సత్యనారాయణరెడ్డి, కాలనీ కన్వీనర్ పుల్లారెడ్డి, కో కన్వీనర్ రఘురామ్‌నేత, గౌరవ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, సెక్రటరీ శ్రీధర్‌రావు, ఉపాధ్యక్షులు వెంకటరమణ, పాపారావు, నారాయన తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ ద్వారం ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, దేవాలయ కమిటి సభ్యులు, రాజకీయ నాయకులను ముఖ ద్వార నిర్మాణ దాత కటికరెడ్డి అరవింద్‌రెడ్డి శాలువాలతో సత్కరించారు.

# కూకట్‌పల్లిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### బతుకమ్మ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ కుటుంబ సభ్యులు

కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ వేడుకలు కూకట్ పల్లి లో గత తొమ్మిది రోజుల నుండి ఘనంగా జరుగుతున్నాయి. సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని పోటాపోటీగా కూకట్ పల్లి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున బతుకమ్మలను ఏర్పాటు చేసి పవిత్రంగా పూజలు చేసి బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తు వస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం కూడా కూకట్ పల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. కూకట్ పల్లి కి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కురుమయ్య గారి కొండలరావు, ఎమ్మెల్సీ కుర్మయ్య గారి నవీన్ కుమార్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన అతిపెద్ద బతకమ్మ పలువురుని ఆకర్షించింది. ఈ సందర్భంగా ఇంటి నుండి పెద్ద ఎత్తున ఊరేగింపుగా తీసుకువెళ్లి కూకట్ పల్లి హనుమాన్ టెంపుల్ దగ్గర పెట్టి బతుకమ్మ చుట్టూ ఆటలు ఆడి పాటలు పాడి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి తదనంతరం ఐడియల్ లేక్ నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ప్రాంతానికి చెందిన పలువురు నాయకులు వ్యాపార వాణిజ్యవేతలు పాల్గొన్నారు.



సద్దుల బతుకమ్మ వేడుకల్లో ప్రముఖ పారిశ్రామికవేత్త కుర్మయ్య గారి కొండలరావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ కుటుంబ సభ్యులు

## శ్రీ వారి బ్రహ్మోత్సవాలలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

### ఆలయంలో ప్రత్యేక పూజలు – కార్పోరేటర్‌ను శాలువాతో సత్కరించిన ఆలయ కమిటి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃసచివాలయనగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న శ్రీ వారి బ్రహ్మోత్సవాలలో స్ధానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సాంబశివరావు, మాజీ అధ్యక్షులు కూర్మారావు, ఆలయ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కమిటి సభ్యులు వెంకటేశ్వర్‌రావు, శ్రీధర్, కాలనీ ప్రధాన కార్యదర్శి బాల్‌రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి హనుమంతరావు, ఆంజనేయులు, గోపాల్‌రెడ్డి, శ్రీధర్, హరీష్, హరగోపాల్, విజయ్, ఫణి, సుధీర్‌కుమార్, బిజెపి నాయకులు శరత్‌కుమార్, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న చిన్న శ్రీశైలం యాదవ్

### చదువులరాణి రేఖ కూరపాటికి సహాయం అందించి అడ్వకేట్‌గా నిలిపారు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్, సేవా కార్యక్రమాలకు ముందుండే జూబ్లీహిల్స్ కి చెందిన వి. చిన్న శ్రీశైలం యాదవ్ పలు సామాజిక సేవా కార్యక్రమాలతో పేదలకు అండగా నిలుస్తూ, విద్య ద్వారా భవిష్యత్తు నిర్మించుకోవాలనే వారికీ మార్గదర్శకత్వం వహిస్తున్నారు. ఆయన సహాయంతో మరో చదువుల రాణి రేఖ కూరపాటి తన కలను నిజం చేసుకుని అడ్వకేట్‌గా మారారు.రేఖ కూరపాటి బి .టెక్ (ఐటీ) పూర్తి చేసి కొంతకాలం సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేశారు. అనంతరం కోర్టులో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేశారు. చిన్ననాటి నుంచే లాయర్ అవ్వాలనే సంకల్పం ఉన్నప్పటికీ, ఆర్థిక ఇబ్బందులు చదువు కొనసాగించడంలో ఆటంకమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న చిన్న శ్రీశైలం యాదవ్, ఆమె పట్టుదల గమనించి 3 ఏళ్ల ఎల్‌ఎల్బి చదవడానికి పూర్తిస్థాయి సహాయం అందించారు. ప్రస్తుతం ఆమె బార్ కౌన్సిల్ మెంబర్‌షిప్ పొందుతూ, సిఓపి కి అప్లై చేశారు. అక్టోబర్‌లో ఎల్‌ఎల్‌ఎం చదువును కొనసాగించాలన్న ప్రణాళికలో ఉన్నారు. ఒకవైపు జూనియర్ అడ్వకేట్‌గా పేదలకు న్యాయం చేయడానికి సహాయం చేస్తూ, మరోవైపు జంతు సంక్షేమం, సామాజిక సమస్యలపై లీగల్ సలహాలు ఇస్తున్నారు. అడ్వకేట్ రేఖ కూరపాటి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని చట్టపరంగా ఎదుర్కొని, పేదలకు న్యాయం అందించాలన్న ఉద్దేశంతోనే అడ్వకేట్‌గా మారాను. నాకు ఈ అవకాశం కల్పించిన చిన్న శ్రీశైలం యాదవ్ కి జీవితాంతం కృతజ్ఞురాలిని. భవిష్యత్తులో జడ్జిగా మారి ప్రజలకు మరింత సేవ చేయాలనేది నా కల" అని అన్నారు. ఈ సేవా కార్యక్రమాలకు చిన్న శ్రీశైలం యాదవ్ కుమారులు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కంటెస్టెంట్స్ వి. నవీన్ యాదవ్, వి. వెంకట్ యాదవ్ బలమైన మద్దతు ఇస్తున్నారని పేర్కొన్నారు.

## జిల్లా డిఈవో ఆఫీసులో సరస్వతి మాత పూజ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సరస్వతీ మాత పూజ నిర్వహించారు. ఈ పూజలో విద్యాశాఖ ఉన్నతాధికారులు, టిఎన్జీవో నేతలు , మహిళ ఉద్యోగులు పాల్గొని అమ్మవారిని పూజించారు. ఈ సందర్భంగా దాండియా ఆడుతూ ఉత్సాహంగా గడిపారు. దుర్గామాతను ఒక్కోదినం ఒక్కో రూపంలో కొలుస్తూ తమ భక్తిని చాటుతున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్, డిప్యూటీ ఈవోస్ శాంతా రాథోడ్ ,వెంకట్ రెడ్డి, సుమన్, టీఎన్జీవో నేతలు కేఆర్ రాజ్ కుమార్, భాస్కర్, ముజాహిద్, రమేష్, అర్చన ,సుగుణ రెడ్డి, ప్రవీణ, హైమావతి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ గర్వ అవార్డులు 2025లో మెరిసిన రాష్ట్ర ప్రతిభా రత్నాలు



కొండాపూర్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ నోవోటెల్ ఎచ్ఐసిసి లో రౌండ్ టేబుల్ భారతదేశం సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ గర్వ అవార్డులు 2025 ఆరవ సంచిక ఘనంగా జరిగింది. ఈ వేడుకలో తెలంగాణ గర్వకారణంగా నిలిచిన ప్రతిభావంతులు, సేవా భావం కలిగిన వ్యక్తులు, సంస్థలు వివిధ రంగాల్లో రాష్ట్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిలబెట్టినందుకు సత్కరించబడ్డారు. కళలు మరియు సాంస్కృతిక రంగంలో మరణించిన స్వాతంత్ర్య సమరయోధుడు జగదీష్ మిత్తల్ కు స్మారక అవార్డు ప్రదానం చేయగా, నృత్య కళాకారిణి సంధ్యా రాజు ఉత్తమ ప్రతిభా అవార్డు అందుకున్నారు. మైత్రి రావు యువ ప్రతిభగా, పవన్ మమిడి మరియు లోకేష్ గౌడ్ ప్రత్యేక గుర్తింపుతో నిలిచారు. వినోద రంగంలో గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ అవార్డు అందుకోగా, దర్శకుడు దీపక్ రెడ్డి ఎదుగుతున్న ప్రతిభా అవార్డును అందుకున్నారు. ఆహార, పానీయాల విభాగంలో నిలోఫర్ ప్రధాన అవార్డు గెలుచుకోగా, సిజ్ పామ్ కేఫ్ ప్రత్యేక న్యాయమండలి అవార్డు పొందింది. బ్రౌన్ టేర్ టేకర్స్ యువ ప్రతిభగా నిలిచారు. ఆరోగ్య సేవల విభాగంలో వైద్యుడు సందకుమార్ రెడ్డి ప్రతిభా అవార్డు, సింథిల్ రాజప్ప ప్రత్యేక అవార్డు, కృష్ణ ప్రసాద్ అన్నె ఎదుగుతున్న వైద్యునిగా గౌరవించబడ్డారు. సంస్థల విభాగంలో ఎంఎస్ఎన్ ప్రయోగశాలలు, డీఎస్ఆర్ నిర్మాణ సంస్థలు పురస్కారాలు అందుకున్నాయి. సేవా సంస్థల విభాగంలో తరుణి సంస్థ ఉత్తమ సేవా అవార్డును గెలుచుకోగా, హిల్ ఎ చైల్డ్ ఫౌండేషన్ ప్రత్యేక న్యాయమండలి అవార్డును అందుకుంది. కనూరి ఆనందకుమారి స్మారక ట్రస్ట్ ఎదుగుతున్న సేవా సంస్థగా గుర్తింపు పొందింది. ప్రజా సేవా విభాగంలో భారతీయ పోలీసు సేవ అధికారి సౌమ్య మిశ్రా ఉత్తమ ప్రజా సేవా అవార్డును అందుకున్నారు. చిల్లర వ్యాపార రంగంలో సాయిసిల్క్ కళామందిర్ సంస్థ గెలిచినప్పటికీ, అరోమా ఆర్ట్ ఎదుగుతున్న వ్యాపార సంస్థగా గుర్తించబడింది. తార మహిళల విభాగంలో నాట్యకారిణి దీపికా రెడ్డి అవార్డు అందుకోగా, విమాన సేన అధికారిణి పోవాలి శిరపుర్కర్ ప్రత్యేక న్యాయమండలి గౌరవం పొందారు. యువ ప్రతిభా విభాగంలో మేకపోతుల శిల్పా రెడ్డి అవార్డు అందుకున్నారు. స్టార్టఅప్ విభాగంలో డార్విస్ పెట్టె సంస్థ ప్రధాన అవార్డు గెలుచుకోగా, వైదర్ యువ ప్రతిభగా గుర్తించబడింది. ఈ వేడుకను సిద్ధార్థ్ జి మరియు వీషన్ గుప్తా ప్రారంభించి రౌండ్ టేబుల్ భారతదేశం విద్యా కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించారు. సాంస్కృతిక ప్రదర్శనలలో శివాంశ్ కళాశాల విద్యార్థులు చేసిన శాస్త్రీయ నృత్య ప్రదర్శన, ఒగ్గు రాజశేఖర్ బృందం చేసిన ఒగ్గు డోలు ప్రదర్శన, భూమిక తివారి చేసిన బాలీవుడ్ పాటల మేళ, కళాకారుడు కాంత్ చేసిన ఇసుక కళ ప్రదర్శన ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి. ఇంతకు ముందు నిర్వహించిన తెలంగాణ గర్వ అవార్డుల ద్వారా సమకూర్చిన నిధులతో అల్వాల్, మల్కాజ్‌గిరి, దేవరఫసల్వాడ ప్రభుత్వ పాఠశాలల్లో పదకొండు తరగతి గదులు నిర్మించబడ్డాయి. 1997 నుండి రౌండ్ టేబుల్ భారతదేశం దేశవ్యాప్తంగా పదివేల నలభై తరగతి గదులు నిర్మించి ఐదు వందల ముప్పై ఏడు కోట్ల రూపాయల వ్యయంతో ఒక కోటి పదిలక్షల విద్యార్థుల జీవితాలను మార్చింది. ఈ కార్యక్రమానికి ఫెయిర్మోంట్ నిర్మాణ సంస్థ ప్రధాన భాగస్వామిగా, ఫ్రీడమ్ నూనె సంస్థ, ఎస్ఏఎస్, నోవోటెల్ ఎచ్ఐసిసి, జగదాంబ పెర్ల్స్, రైచందాని హెచ్‌క్యూ, బిగ్ ఎఫ్ఎం 92.7 వంటి సంస్థలు సహకారం అందించాయి. తెలంగాణ గర్వ అవార్డులు 2025 కార్యక్రమం ద్వారా తెలంగాణ ప్రతిభా వంతులను గౌరవించడం మాత్రమే కాకుండా, విద్యా మరియు సామాజిక రంగాల్లో రౌండ్ టేబుల్ భారతదేశం చేస్తున్న సేవలను మరింత బలోపేతం చేసింది.

# బాలానగర్‌లో ఘనంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాలు

## ఆత్మీయంగా విజయదశమి ఉత్సవం



బాలానగర్, మేజర్ న్యూస్ : సమాజ నిర్మాణంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం కీలక పాత్ర పోషిస్తోంది అని మరసనపల్లి కళ్ళి నవీన్ అన్నారు. హైదరాబాద్ బాలానగర్ బస్తీ లో ఏర్పాటు చేసిన విజయదశమి ఉత్సవం ఆదివారం సాయంత్రం ఆత్మీయ వాతావరణం లో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్వయం సేవకులు పాల్గొన్నారు. సంఘ కార్య శతాబ్ది ఉత్సవంలో భాగంగా దీనిని ఏర్పాటు చేశారు. పూర్తి గణవేష్ తో (యూని ఫామ్) వచ్చిన స్వయం సేవకులతో ప్రాంగణం కళకళలాడింది. కాలనీలోని స్థానికులు .. కుటుంబ సభ్యులతో సహా తరలివచ్చారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల సభ్యులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, దుర్గామాత మండప నిర్వాహకులు, టెంపుల్ కమిటీ సభ్యులు, గణేష్ మండప నిర్వాహకులు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని హిందువుల ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఆర్ఎస్ఎస్ సంభాగ్ ప్రచార ప్రముఖ్ మరసన పల్లి కల్లి నవీన్ హాజరయ్యారు. 1925లో మొదలైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాలుగా సమాజ నిర్మాణంలో పాలు పంచుకుంటున్నది అని వివరించారు. పంచపరివర్తన ద్వారా సమాజంలో గొప్ప మార్పులు తీసుకుని రావచ్చని ఆయన సూచించారు. గత 15 రోజులుగా ఈ కార్యక్రమం కోసం పనిచేసిన కార్యకర్తలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యనిర్వాకులు సలగల రాజేంద్రప్రసాద్, బస్తీ ప్రముఖ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# గోల్కొండ బాగ్ కార్వాన్ నగర్‌లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ విజయదశమి ఉత్సవం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : గోల్కొండ బాగ్ కార్వాన్ నగర్ సబ్జీ మండి బస్తీలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం ఘనంగా జరిగింది. సమరసతో కూడిన సంఘటిత భారతదేశ నిర్మాణ లక్ష్యంతో 1925లో విజయదశమి పర్వదినాన పూజనీయ డాక్టర్ కేశవ రావు బలి రామ్ ఎడ్గేవర్ స్థాపించిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం రాబోయే విజయదశమితో 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న సందర్భంగా ఈ ఉత్సవం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పూల్ దండికర్, ప్రేమ్ కుమార్ ఎం.ఎస్. (ఆర్థోపెడిక్ సర్జన్) పాల్గొన్నారు. ముఖ్య వక్తగా మలిపెద్ది శంకర్ బాగ్కారికారిణి సభ్యులు ప్రసంగించి సంఘం సిద్ధాంతాలు, సేవా కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. మాననీయ నగర సంచాలక్ చాట్ల వజ్రలింగం సీఏ ప్రత్యేక అతిథిగా పాల్గొని స్వయంసేవకులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ బాగ్ స్వయంసేవకులు గుడబోయిన శివరత్నం, బంగ్లా నర్సింగరావు, మామిడి మల్లేష్, కట్ట నర్సింగరావు, గాండ్ల నిరంజన్ బాబు, భద్రయ్య, సురేందర్, రాజేశ్, మనోహర్, భిక్షం, నరసింహులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఉత్సవానికి ఆత్మీయ బంధువులు, స్థానిక ప్రముఖులు మరియు వందలాది మంది స్వయంసేవకులు హాజరయ్యారు. ముఖ్యంగా మాతృమూర్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి ఆధ్యాత్మిక శోభను చేకూర్చారు. ఉత్సవం అనంతరం దేశభక్తి గీతాలు, సంస్కారబోధక ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడి, విజయదశమి పర్వదినానికి తగిన భక్తి, శ్రద్ధలతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# శరన్నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు

## మాజీ కార్పొరేటర్ కాండూరు నరేంద్ర ఆచార్య



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలో ఫిరోజ్ గూడ శ్రీ దుర్గా భవాని నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గా అమ్మ వారి మండపాన్ని మాజీ కార్పొరేటర్ కాండూరి నరేందర్ ఆచార్య లచ్చాగౌడ్ తో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గౌరవ డాక్టరేట్ అందుకున్న కవయిత్రి మాధురి ఇంగువ!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో కవయిత్రి, గాయని మాధురి ఇంగువ కు తెలుగు సాహితీ రంగంలో విశేష కృషి చేస్తున్నందుకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సంస్థ జాతీయ పురస్కారాల ప్రదాన సభలో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసారు. ఘనసన్మానం చేసారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఈ వేడుక ఉంటుంది. ముఖ్యఅతిథిగా సినీనటుడు బాబూమోహన్ హాజరయ్యారు. మాధురిని ప్రశంసించారు. కవయిత్రి మాధురి ఇంగువ తనకు గౌరవ డాక్టరేట్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాచవరం గౌరీశంకర్ నిర్వహించారు. బాబూమోహన్ తో పాటు సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞశర్మ,, కౌలె జగన్నాథం ,సంజయ్ భరద్వాజ్ గాయకుడు, నృత్యగురువులు పాల్గొన్నారు.

# యూసఫ్ గూడ ముస్లిం మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ..

## ముఖ్య అతిథిగా పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: యూసఫ్ గూడ డివిజన్ పరిధిలోని వెంకటగిరి శ్రీ కృష్ణ నగర్ లో స్థానిక ముస్లిం మహిళలకు బతుకమ్మ పండుగ సందర్భంగా చీరలను మాజీ హోంమంత్రి మహమ్మద్ అలీ తనయుడు ఆజాం అలీ తో కలిసి జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ వారి కుమార్తె మాగంటి అక్షర పంపిణీ చేశారు. అనంతరం నాయకులు, మహిళలు మాగంటి సునీత గోపినాథ్ ని వారి కుమార్తె మాగంటి అక్షర ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజుకుమార్ పటేల్, డివిజన్ అధ్యక్షులు నీలం సంతోష్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ నర్సింగ్ దాస్, నాయకులు షేక్ అబ్దుల్లా సోహెల్, అర్షద్ అలీ ఖాన్, ఫహీం, స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# సృష్టిని కాపాడే అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్,: దుర్గామాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు మన సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకలు అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు.దేవి శరన్నవరాత్రులు పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు ఉత్సవ కమిటీ ఆహ్వానాల మేరకు భువనేశ్వరి సమేత ద్వాదశ జోతిర్లింగల దేవాలయంలో పలు మండపాలలో ప్రతిష్టించిన దుర్గమాత అమ్మవారిని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అర్చకులు అమ్మవారి తీర్ధ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని సత్యం శ్రీరంగం చేతులమీదుగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ నవరాత్రులు ఉపవాస దీక్షలు చేసినవారికి తప్ప కుండా మంచి జరుగుతుందని అన్నారు. ప్రపంచ మానవాళికి అందరికీ దైవ స్వరూపిణి అమ్మవారు అని అన్నారు. ఎక్కడైతే బోగముంటుందో అక్కడ మోక్షముండదు, ఎక్కడైతే మోక్షముంటుందో అక్కడ బోగముండదు కానీ అమ్మవారి భక్తులకు భోగ మోక్షాలు రెండు కలుగుతాయి అన్నారు. శక్తి స్వరూపిణి అయినా అమ్మవారి ఆరాధనతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, దైర్యం పెరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, కృష్ణ రాజ్ పుత్, మహేష్, సప్పిడి భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్ ముదిరాజ్, ఈవో సతీష్, సుంకన్న, మస్తాన్ రెడ్డి, తిరుపతయ్య, రవి ముదిరాజ్, అంజిరెడ్డి, యూగేందర్, సత్యం యాదవ్, పవన్, జిబిన్, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమ్మవారి పూజకు హజరైన కార్పొరేటర్ సునీత యాదవ్, నందికంటి శ్రీధర్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దేవీ శరన్న వరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గౌతంనగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతా ల్లో అమ్మవారి మండపాలను రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ లు దర్శించుకున్నారు. డివిజన్ పరిధిలోని సంతోష్ నగర్ అంబా భవాని ఆలయం, సాయినగర్, ఇందిరా నెహ్రు నగర్, బిహారీ బస్తి తదితర ప్రాంతా లలో అమ్మవారి మండపాలలో, ఆలయాలలో ప్రత్యేక పూజలో పాల్గొని తీర్ధప్రసాదాలు, ఆశీర్వదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మేకల రాముయాదవ్, సూర్యప్రకాష్ కేశెట్టి రాములు, వాసగోని శ్రీనివాస్ గౌడ్, గుత్తి చందూ తదితరులు పాల్గొన్నారు

# భూతాపం,పునరుత్పాదక శక్తిపై సదస్సు

## ఏఐసీటీఈ వానీ పథకంలో భాగంగా నిర్వహిస్తున్న గీతం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భూతాపం, పునరుత్పాదక శక్తిపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో మూడు రోజుల ద్విభాషా జాతీయ సదస్సును అక్టోబరు 29-31 వరకు నిర్వహించనున్నారు. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) లోని భారతీయ భాషాభివృద్ధి, పోషణకు మద్దతు (వీఏఏఎన్ఐ లేదా వానీ) పథకం సౌజన్యంతో 'ఫ్రాంటియర్ టెక్నాలజీల పరివర్తన ప్రభావం: పునరుత్పాదక శక్తి, శక్తి సమీకరణ, భూతాపం' అనే అంశంపై దీనిని ఏర్పాటు చేయనున్నారు. గీతంలోని సివిల్,మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాలు దీనిని సంయుక్తంగా నిర్వహిస్తు న్నాయి..జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ-2020) దార్శనికతకు అనుగుణంగా, ఈ సమావేశంలో కృత్రిమ మేధస్సు, ఐవోటీ, బిగ్ డేటా అనలిటిక్స్ వంటి ఫ్రాంటియర్ సాంకేతికత లపై తెలుగులో చర్చలు జరుగుతాయి. సౌర, పవన,అలలు, బయోమాస్, నీరు, భూతాపం వంటి పునరుత్పాదక ఇంధన వనరులలో పురోగతిని ప్రధానం ప్రస్తావించడంతో పాటు ప్రపంచ ఇంధన రంగంలో పునరుత్పాదక ఇంధన పాత్రను పరిశీలించడం, వాతావరణ మార్పుపై ఫ్రాంటియర్ సాంకేతికతల ప్రభావాన్ని విశ్లేషించడం లక్ష్యంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. ఔత్సాహికులు తమ పరిశోధనా పత్రాలను ఈనెల 30వ తేదీలోగా సమర్పించాలని, వాటిని ఆమోదించనదీ, లేనిదీ అక్టోబరు 15వ తేదీలోగా తెలియజేస్తారు. ఏఐసీటీఈ ఆమోదం పొందిన విద్యా సంస్థల అధ్యాపకులు, పరిశోధకులు, ఎంటెక్ విద్యార్థులు, పరిశోధనా సభ్యులు, పరిశ్రమ నిపుణులు ఈ సదస్సులో పాల్గొనవచ్చు. ఆసక్తి ఉన్నవారు తమ పేర్లను గడువులోగా %ఫ్టిజూం://ఘ్రిశ్రీఖఘ్రిసవవఎ.ఖఅష్ఠివ.ఫ్రశీజ.అఅ%/ లింకు ద్వారా ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలి. ఆయా ప్రతినిధుల అభ్యర్థన మేరకు, సదస్సు జరిగే మూడు రోజుల పాటూ గీతంలో వసతి సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తారు. మరిన్ని వివరాల కోసం సదస్సు సమన్వయకర్త డాక్టర్ పి.హేమరాజు 89788 22590 %ఎజూశీశ్రీశ్రీఖఎఅఏస్త్రఱ్ఖఎ.వంబ% లేదా సహ-సమన్వయకర్త డాక్టర్ మల్లేశ్వరి కరణం 99480 63549 mkaranam2@gitam.edu లను సంప్రదించాలని సూచించారు.

# రాజప్ప కాలనీలో వైభవంగా అమ్మ వారి నవరాత్రి ఉత్సవాలు

- పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి
- ఎమ్మెల్యేను సత్కరించిన ఉత్సవ నిర్వాహకులు దీపావళి శ్రావణ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహయత్‌నగర్ డివిజన్ పరిధిలోని రాజప్పనగర్ కాలనీలో వనస్థలిపురం ఈస్ట్ కాలనీల జెఎసి అధ్యక్షులు దీపావళి శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మ వారి వద్ద శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతు న్నాయి. ఉత్సవాలలో భాగంగా సోమవారం భక్తులకు అన్నదానం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భ ంగా ఎల్బీ నగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఉత్సవాలకు హాజరై అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ నిర్వాహకులు దీపావళి శ్రావణ్‌కుమార్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దీపావళి శ్రీకాంత్, పలువురు ప్రజా ప్రతినిదులు, వివధ పార్టీల నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిదులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# బస్తీలో పర్యటన



కవాడిగూడ డివిజన్‌లో కుమ్మరబస్తీ శివాజీ నగర్ తదితర బస్తీల్లో ఎమ్మెల్యే ముఠాగోపాల్ పర్యటించారు. బస్తీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ముఠాజయసింహ, డివిజన్ అధ్యక్షుడు శ్యామ్ యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**



శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఏ.ఎస్ రాజు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన దుర్గా మాత సరస్వతి మాతగా అలంకరించిన అమ్మవారిని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని కృపా కాంప్లెక్స్ సమీపంలోని ఎల్ బీ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద నెలకొల్పిన దేవీ మండపాన్ని కార్పొరేటర్ శ్రవణ్ సందర్శిం చారు. ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. తదుపరి అన్న దాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.
**-మల్కాజిగిరి, మేజర్ న్యూస్**

## రేపు ఎస్‌పిఎల్ గ్లోబల్ బ్రిడ్జ్ ఎల్ఎల్‌సి కొత్త ఆఫీస్ ప్రారంభం

**ముఖ్య అతిథులుగా హాజరుకానున్న వీ. చిన్న శ్రీశైలం యాదవ్, ఎం. సుధాకర్ యాదవ్, వీ. వెంకట్ యాదవ్, జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ వీ. నవీన్ యాదవ్**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: నూతన ఆఫీస్ స్పేస్‌తో వ్యాపార రంగంలో ముందడుగు వేసిన ఎస్‌పిఎల్ గ్లోబల్ బ్రిడ్జ్ ఎల్ఎల్‌సి ప్రారంభోత్సవం ఘనంగా జరగనుంది. అకౌంటింగ్, ట్యాక్స్ ఫైలింగ్ సేవల్లో నైపుణ్యాన్ని కలిగిన గ్లోబల్ బ్రిడ్జ్ ఎల్ఎల్‌పి ఆధ్వర్యంలో ఈ కొత్త ఆఫీస్ ఏర్పాటు చేయబడింది. అక్టోబర్ 1, బుధవారం ఉదయం 9 గంటలకు యూసుఫ్‌గూడ, కమలాపురి కాలనీలోని కొత్త కార్యాలయంలో ఈ ప్రారంభోత్సవం జరగనుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీ. చిన్న శ్రీశైలం యాదవ్, ఎం. సుధాకర్ యాదవ్, వీ. వెంకట్ యాదవ్, జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ వీ. నవీన్ యాదవ్ లు హాజరవ్వను న్నారు. ఈ సంస్థలో చైతన్య కె, తారుణ్ తేజ కేసానా, అనుషా మెరుగు మేనేజింగ్ పార్టనర్లుగా, పవన్ కుమార్ కేసానా చార్టర్డ్ అకౌంటెంట్‌గా, నంద కిశోర్ సాధినేని ఎగ్జిక్యూటివ్ పార్టనర్‌గా వ్యవహరిస్తున్నారు. సంస్థ తరఫున వారు ఈ ప్రారంభోత్సవానికి హాజరుకావాలని సాదరంగా ఆహ్వానించారు.



# ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

▶▶ అధికారులను ఆదేశించిన కమీషనర్ ఆర్.వి.కర్ణన్

▶▶ జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 92 అర్జీలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, విన్నపాలను సత్వరమే పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు కమీషనర్ కు తమ విన్నపాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అందిన ఫిర్యాదులను కమీషనర్ క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కమీషనర్ ఆర్.వి కర్ణన్ మాట్లాడుతూ... ప్రజల విన్నపాల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని అధికారులను ఆదేశించారు. అర్జీదారులు ఒకే సమస్య పై పదేపదే రాకుండా హెచ్ఓడి లు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 37 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 21, ఇంజనీరింగ్ 7, ట్యాక్స్ సెక్షన్ 5, విజిలెన్స్, హెల్త్ అండ్ శానిటేషన్, యు.బి.డి, సిటిఓ విభాగాలకు ఒక్కొక్కటి చొప్పున ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 55 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 28, శేరిలింగంపల్లి, సికింద్రాబాద్ జోన్ లలో 9 చొప్పున, చార్మినార్ జోన్ లో 5, ఎల్బీనగర్ జోన్ లో 4 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు రఘు ప్రసాద్, సత్యనారాయణ, వేణు గోపాల్, అలివేలు మంగతాయారు, విజిలెన్స్ డి.ఎస్.పి నర్సింహా రెడ్డి, హౌసింగ్ సి ఈ నిత్యానంద, అడిషనల్ సి సి పి లు తదితరులు పాల్గొన్నారు.



అర్జున అవార్డు గ్రహీత అనుప్ కుమార్ యామ, ఆసియా మరియు జాతీయ బంగారు పతక విజేతలు, వారి కుటుంబ సభ్యులు మరియు స్పోర్ట్ రోలర్ స్కేటింగ్ కోచ్‌లు జింఖానా గ్రౌండ్స్ ఆర్టిస్టిక్ స్కేటింగ్ రింక్‌లో దుర్గామాత పూజ మరియు బతుకమ్మ పూజలను చాలా ఆనందంగా జరుపుకుంటున్నారు. దసరా శుభాకాంక్షలు. హైదరాబాద్, మేజర్ న్యూస్ :



# అణ్వాయుధాలు లేని ప్రపంచం కోసం గర్జిస్తాం ..

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అణు ఆయుధాలు లేని ప్రపంచం కోసం గర్జిస్తామని ఇండియన్ డాక్టర్స్ ఫర్ పీస్ అండ్ డెవలప్మెంట్ (ఐడిపిడి) జాతీయ నాయకులూ, అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. అక్టోబర్ 2 నుండి 4 వరకు జపాన్ దేశం, నాగసాకిలో 3 రోజుల పాటు జరిగే ఇంటర్నేషనల్ ఫిజీషియన్స్ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ న్యూక్లియర్ వార్ 24వ ప్రపంచ కాంగ్రెస్ లో పాల్గొనడానికి తెలంగాణ కు చెందిన వైద్యులు వెళ్లారు. డాక్టర్ దిడ్డి సుధాకర్, డాక్టర్ కూనంనేని రజిని తోపాటు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన వైద్యులు డా. సమతా, డా. మాధవి తదితరులతోపాటు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్యపద్మ ఢిల్లీ విమానాశ్రయం నుండి జపాన్ లోని నాగసాకి కు సోమవారం ప్రయాణమైయ్యారు. వీరికి సిపిఐ జాతీయ కార్యదర్శి అమర్ జీత్ కౌర్ వీడుకోలు పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఫిజీషియన్స్ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ న్యూక్లియర్ వార్ అనేది 80 దేశాలలోని జాతీయ వైద్య సమూహాల నిష్పక్షపాత సమాఖ్య అని, అణ్వాయుధాల నిర్మూలనకు అంకితమైన సేవలందిస్తుందని తెలిపారు. అణ్వాయుధాల నిర్మూలన అత్యవసర వైద్య, మానవతా మరియు ప్రజారోగ్య ఆవశ్యకత వంటి అంశాలపై ఈ కాంగ్రెస్ లో చేర్చిస్తామని, అణు వినాశన ముప్పు అంతం చేసి మరింత శాంతియుతమైన మరియు సురక్షితమైన ప్రపంచాన్ని సృష్టించే దిశగా నిర్ణయాలు తీసుకుంటామని డాక్టర్ దిడ్డి సుధాకర్ వెల్లడించారు.



## సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని మల్కాజి గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో నేరేడ్ మెట్ డివిజన్‌కు చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు.ఈ సందర్భంగా ప్రభుకు ఎల్ ఓసీ రూ. 2,50,000, పూలకు రూ. 60,000, భారతికు రూ. 36,000, సౌమ్యకు రూ. 15,000 సీఎం ఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జెకె సాయిగౌడ్, రఘుపతి రెడ్డి, రాజేష్ గౌడ్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్‌లో... సామూహిక సీమంతం సందడి

**ఆడబిడ్డలను గౌరవించుకోవడం మనందరి బాధ్యత : మాజీ కార్పొరేటర్ ఏ కే మురుగేష్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆడబిడ్డలను గౌరవించుకోవడం మనందరి బాధ్యత, సంప్రదాయమని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ కార్పొరేటర్ ఏ కే మురుగేష్ అన్నారు. సోమవారం ఆయన, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలో గర్భిణీ మహిళలకు సామూహిక శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణి మహిళలకు, తన స్వంత డబ్బులతో ఆయన చీరలు పంపిణీ చేశారు. అనంతరం మురుగేష్ మాట్లాడుతూ...

గర్భిణీ మహిళలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, మీరు బలమైన ఆహారం తీసుకుంటేనే మీరు ఆరోగ్యంగా ఉండటంతో పాటు మీకు పుట్టబోయే బిడ్డ కండపుష్టితో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు.

గర్భిణీ మహిళలకు పుట్టింటి వారు చేసే సీమంతం ఒక మధురానుభూతిని నింపుతుందని తెలిపారు. మీ అన్నగా కుల, మతాలకు అతీతంగా అందరికీ సమాన గౌరవం ఇస్తూ గర్భిణి మహిళలకు ఈ రోజు శ్రీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మహిళలకు చీర జాకెట్ సారె పెట్టారు. అందుకున్న మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో తనకు సహకరించిన జవహర్ నగర్ కాలనీ కమిటీ సభ్యులకు మురుగేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి ఆనంద్, సంతోషి, మాధవి, శారద,ముంతాజ్,సుబ్బలక్ష్మి , బాలమణి, కృష్ణ, సంజు, గోపాల్, కిరణ్, మోయిన్, రఫిక్, అయూబ్, నయీం, బాబు రావు, వెంకటేష్, నర్సింగ్, వెంకటేష్, నక్కా శ్రీకాంత్,ఇప్పల వెంకటేష్, రాజేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.



## సర్కారు ఆస్పత్రిలో పడకేసిన పారిశుద్ధ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో పారిశుధ్యం పడకేసింది. నిత్యం ఇక్కడకు వందల సంఖ్యలో రోగులు వస్తూ వెళుంటారు. కానీ, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఆస్పత్రి ఆవరణ అంతా బురద మయంగా మారింది. ఎటు చూసినా నీరు నిలిచి, పాకురు పట్టిన నేలనే కనిపి స్తోంది. దీంతో దోమలు పెరిగి వచ్చిన రోగులకు కుడుతున్నాయని ప్రజలు చెబు తున్నారు. ఆస్పత్రికి వచ్చిన రోగులు సైతం ఆస్పత్రి ప్రాంగణంలో ద్విచక్ర వాహ నాలు నిలిపే క్రమంలో జారిపడిన ఘటనలు కూడా ఉన్నాయి. అధికారులు, స్థాని క ప్రజా ప్రతినిధులు సమస్యను పరిష్కరించాలని రోగులు, వారి సహాయకులు కోరుతున్నారు.

# అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగ వేడుకలు

## గ్రామాన్ని తలపించే విధంగా ఘనంగా వేడుకలు

## హౌసింగ్ బోర్డ్ లోధా టవర్స్‌లో వేడుకలు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని హైదరాబాద్ మహానగరంలో కూకట్ పల్లి లో అత్యంత వైభవముగా బతుకమ్మ పండుగ వేడుకలు నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి సద్దుల బతుకమ్మ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ ఆటలు ఆడి సందడి చేశారు. కూకట్ పల్లిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కురుమయ్య గారి నవీన్ రావు, సీనియర్ నాయకులు గొట్టిముక్కల పద్మారావు, బిజెపి నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, మాధవరం కాంతారావు, నాయకులు లతోపాటు ఇతర రాజకీయ పార్టీ నాయకుల ఇళ్ల వద్ద బతుకమ్మ పండుగ సందడి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆశయాలు అతిపెద్ద కాలనీగా పేరు అందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని లోధా టవర్స్ లో సైతం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. విశ్వనాథ్ రాజుల బతుకమ్మ పండుగకు పూర్తి సహకారం అందించారు.







# ఆరోగ్యంగా ఉండాలంటే ఎక్సర్సైజులు చేయాల్సిందే

## ప్రముఖ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్



హైదరాబాద్, మేజర్ న్యూస్: వరల్డ్ హార్ట్ డే సందర్భంగా కార్డియాలజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం వాక్‌థాన్ నిర్వహించారు. "వాల్కతన్ ఎవ్రీ స్టెప్ కౌన్ట్స్ టు వర్డ్స్ హెల్తియర్ టుమారో " పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమం బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ వద్ద ఘనంగా జరిగింది. కార్డియాలజికల్ సొసైటీ ఆఫ్ తెలంగాణ అధ్యక్షుడు డాక్టర్ గోకల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వాక్‌థాన్‌కు ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపిచంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గోపిచంద్ మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కనీసం నడక, వ్యాయామానికి సమయం కేటాయించాలని సూచించారు. చిన్నచిన్న మార్పులు కూడా మన హృదయ ఆరోగ్యాన్ని కాపాడతాయని ఆయన అన్నారు. డాక్టర్ గోకల్ రెడ్డి మాట్లాడుతూ, గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్న ఈ కాలంలో సమాజంలో అవగాహన కల్పించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఈ వాక్‌థాన్ ద్వారా ప్రజలకు హృదయ ఆరోగ్యంపై మరింత అవగాహన కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న పౌరులు, యువత ఉత్సాహంగా 5%ఖ% రన్ పూర్తి చేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ రామకృష్ణ జనపాటి, డాక్టర్ సందీప్ పాల్గొన్నారు.

# మహంకాళి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పటాన్చెరులోని శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో దసరా పండుగ సందర్భంగా సోమవారం పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శేరిలింగంపల్లి డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ లో ఉత్సవ కమిటీ సభ్యులు ప్రతిష్టించిన అమ్మవారిని దర్శించుకుని అన్నసమారాధన లో కార్పొరేటర్ రాగం పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు శ్రీ సరస్వతీ దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు అన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, మాజీ కార్పొరేటర్ సపన్న దేవ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, లింగరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ రాంబాబు, రమేష్, రవీంద్ర చారీ, రాజు, అజ్జు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం

## -మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి పట్టణ పరిశుభ్రత విషయంలో జీహెచ్ ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు అందజేస్తున్న సేవలు అభినందనీయమని తెలంగాణ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్ అన్నారు. దసరా పండుగ సందర్భంగా మల్కాజిగిరి పారిశుద్ధ సిబ్బందికి ఆయన స్వంత డబ్బులతో చీరలు పంపిణీ చేశారు. అనంతరం మురుగేష్ మాట్లాడుతూ.. తెల్లవారుజామునే నిద్రలేచి తమ విధి నిర్వహణలో భాగంగా మన కాల నీలు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచ డంలో జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మి కులు ఎన లేని సేవలందిస్తున్నారని కొనియాడారు. వారిని సన్మానించుకోవటం, సంప్రదాయ ప్రకారం పండుగల సమయంలో నూతన దుస్తులను అందజేయడం మనందరి బాధ్య త అని, అదే వారి సేవలకు మనమిచ్చే గౌరవమన్నారు. ఈ సందర్భంగా వారికి, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, నాగరాజు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# రాత్రి వేళల్లో బయట తిరగొద్దు : సీఐ శ్రీనివాసులు



అమీర్ పేట,మేజర్ న్యూస్:యువత రాత్రి వేళల్లో అనవసరంగా బయట తిరగొద్దని సనత్ నగర్ పోలీసు స్టేషన్ సీఐ శ్రీనివాసులు స్పష్టం చేశారు.శనివారం అర్థరాత్రి నిర్వహించిన తనిఖీలకు సంబంధించిన వివరాలను ఆయన సోమవారం వెల్లడించారు.బహిరంగ, ఏకాంత ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న కొందరు యువకులను తనిఖీల్లో గుర్తించామన్నారు.వారిని స్టేషనుకు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగొద్దని అన్నారు.ఒకవేళ అలా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.బాధ్యతయుతమైన పౌరులుగా ఉండాలని హితవు పలికారు.

# సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు వేముల సత్యనారాయణ, కుర్ర మనిశేఖర్ గౌడ్, మాధగుంట లక్ష్మిలకు సోమవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ నిరుపేదలకు అండగా మారిందాన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రజాపాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహాలు కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యానికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, బైరి శివకుమార్ గౌడ్, కూన రాఘవేంద్ర గౌడ్, కృష్ణ యాదవ్, జిమ్ వేణు, మహేందర్ రెడ్డి, మక్బూల్ బాయ్, మణికంఠ, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# డోంట్ మిస్ ఏ బీట్

● గ్లెనీ గల్స్ అవేర్ హాస్పిటల్ లో ప్రపంచ హృదయ దినోత్సవం ● శక్తికి మించి భారం మోయకుబి హృదయాన్ని కష్టపెట్టకు కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ ● ఒక్క బీట్ మిస్ అయితే జీవితకాలం కోల్పోవడమే బి డాక్టర్ కరుణాకర్ రెడ్డి







కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :డోంట్ మిస్ ఎ బీట్ అనే థీమ్‌ను నొక్కి చెబుతూ ఎల్బీనగర్ లోని గ్లెనీగల్స్ అవేర్ హాస్పిటల్స్ సోమవారం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన ప్రపంచ హృదయ దినోత్సవం 2025 సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శక్తికి మించి భారం మోయడంతో గుండె సంబంధిత వ్యాధులకు గురై జీవితాన్ని కోల్పోవాల్సిన పరిస్థితులు నేడు నెలకొన్నాయని, అటువంటి వాటికి దూరంగా ఉంటూ హృదయ సంబంధిత వ్యాధుల నుండి మనల్ని మనం కాపాడుకోవాలని అన్నారు. ఇటీవల కాలంలో చిన్నా పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరికి గుండెపోటు రావడం మనం చూస్తున్నామని, షుగర్, కొలెస్ట్రాల్ దరిచేరకుండా వ్యాయామం మరియు ప్రతిరోజు తీసుకునే ఆహార అలవాట్లను డాక్టర్ల సూచన మేరకు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా సీనియర్ కార్డియాలజిస్టులు డాక్టర్ మల్లింద్ర స్వామి, డాక్టర్ శ్రీఖర్, సీనియర్ ఎలక్ట్రో ఫిజియాలజిస్ట్ డాక్టర్ విజయ్ సూరంపల్లి మరియు సీనియర్ కార్డియో-థొరాసిక్ సర్జన్ డాక్టర్ అజేయ జోషి గుండె ఆరోగ్య అవగాహన యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ ప్రచారం ప్రపంచవ్యాప్తంగా మరణాలకు ప్రధాన కారణమైన హృదయ సంబంధ వ్యాధుల సకాలంలో నివారణ, కార్లీ డిటెక్షన్ మరియు సమగ్ర నిర్వహణ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం దాదాపు 1.8 కోట్ల మరణాలకు కార్డియోవాస్కులర్ వ్యాధులు కారణమవుతున్నాయి, వీటిలో చాలా వరకు నివారించదగినవి. "డోంట్ మిస్ ఎ బీట్" అనే థీమ్ నివారణ సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం మరియు అంతర్లీన గుండె పరిస్థితి యొక్క ప్రారంభ సంకేతాలను గుర్తించాల్సిన అవసరాన్ని హైలైట్ చేస్తుంది, ప్రాణాలను కాపాడే అవకాశాన్ని కోల్పోకుండా చూసుకోవాలన్నారు.గుండె ఆరోగ్యం జీవితాంతం నిబద్ధతగా ఉండాలి. ప్రతి ఆలస్యమైన తనిఖీ, నిర్వహించబడని ప్రమాద కారకం లేదా విస్మరించబడిన లక్షణం తీవ్రమైన సమస్యల ప్రమాదాన్ని పెంచుతుందనీ తెలిపారు. ఈ ప్రచారం ద్వారా, నివారణ, ముందస్తు రోగ నిర్ధారణ మరియు సకాలంలో చికిత్స అన్ని తేడాలను కలిగిస్తాయని మేము ప్రజలకు గుర్తు చేయాలని సంకల్పంతో ఈ అవగాహన సదస్సును నిర్వహించినట్లు పేర్కొన్నారు.గ్లెనీగల్స్ అవేర్ హాస్పిటల్స్ నుండి కీలకమైన నివారణ సందేశాలు: రెగ్యులర్ స్క్రీనింగ్:ఆరోగ్యకరమైన ఆహారం: ఆరోగ్యకరమైన అలవాట్లు: రిస్క్ ఫ్యాక్టర్ మేనేజ్‌మెంట్: సకాలంలో వైద్య శ్రద్ధ అవసరమన్నారు. గ్లెనీగల్స్ అవేర్ హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ కరుణ్కర్ రెడ్డి మాట్లాడుతూ "గ్లెనీగల్స్‌లో, రోగి-కేంద్రీకృత సంరక్షణ ఎల్లప్పుడూ మా లక్ష్యంలో ప్రధానమైనది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అధునాతన కార్డియాక్ జోక్యం మరియు నిరంతర సమాజ నిశ్చితార్థం ద్వారా, మేము హృదయ సంబంధ వ్యాధుల భారాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన రేపటిని సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా మా ఆసుపత్రిలో గుండె ఆరోగ్యం కోసం వివిధ స్క్రీనింగ్ ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎల్బి నగర్‌లోని గ్లెనెగల్స్ అవేర్ హాస్పిటల్స్, గుండె సంరక్షణను ముందుకు తీసుకెళ్లడానికి తన అంకితభావాన్ని పునరుద్ఘాటిస్తుంది మరియు ప్రతి వ్యక్తి తమ గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఈ ప్రపంచ హృదయ దినోత్సవాన్ని ఒక జ్ఞాపికగా నిలుస్తుందని, ఎందుకంటే ఒక బీట్ లేకపోవడం అంటే జీవితకాలం నష్టపోవాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు.

## జై భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా దుర్గమ్మవారి నవరాత్రి వేడుకలు



హైదరాబాద్,మేజర్ న్యూస్: జై భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గమ్మవారి నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రతి రోజు ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులకు ఆధ్యాత్మిక శోభను చేకూరుస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో వేణు చారి, సులోచన, సాయి, సంజనా, శిరీష, అక్షయ్ చారి, ఆదిత్య చారి, మనీష్, సోను, వర్షిత్ యాదవ్, పద్మావతి తదితరులు సక్రియంగా పాల్గొంటున్నారు. రహమత్‌నగర్‌లోని అమర్ పాయింట్ హెూటల్ లైన్ ఎదురుగా జరుగుతున్న ఈ వేడుకలకు స్థానికులు, భక్తులు విస్తృతంగా హాజరవుతూ, దుర్గమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారు.జై భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు భక్తులందరినీ ఈ కార్యక్రమాలలో పాల్గొనమని ఆహ్వానిస్తున్నారు.

# వనస్థలిలో వైభవంగా శ్రీ వారి బ్రహ్మోత్సవాలు

● సోమవారం సరస్వతీ హోమం - లక్ష తులసీ పుష్పార్చన ● ఆకట్టుకున్న వినరోభాగ్యము విష్ణుకథ ప్రవచనం





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం సచివాలయనగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం సరస్వతీ హోమము, లక్ష తులసీ పుష్పార్చన కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం యాగశాల నందు పరివార హోమములు, తిరువీధి ఉత్సవం జరిపించారు. ఈ సందర్భంగా డా. ధూళిపాళ మహాదేవమణి వారి వినరోభాగ్మము వష్ణుకథ ప్రవచనం ఆహుతులను ఆకట్టుకుంది. ఉత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి కె. శ్రీధర్, సహాయ కోశాధికారి జె. రామలక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరావు, రమేష్‌బాబు, కాలనీల వాసులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం మెట్రో రెండో దశను నిర్లక్ష్యం చేస్తుందని బిఆర్ఎస్ కార్యకర్తలు నిరసన





కొండాపూర్,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం మెట్రో రెండో దశ ను నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలో ధ్వంసమైన శిలా ఫలకం వద్ద బిఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కార్తీక్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పట్లోల్ల కార్తీక్ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో నిరసన చేపట్టిన శేరిలింగంపల్లి బీఆర్ఎస్ శ్రేణులు. నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ నాయకులతో పాటు కార్తీక్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి గచ్చిబౌలి,నార్సింగి పీఎస్ లకు తరలించారు. మెట్రో రెండో దశ పనులను త్వరగా ప్రారంభించాలని బిఆర్ఎస్ కార్యకర్తలు డిమాండ్ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గతంలో రెండో దశ మెట్రో పనులకు శంకుస్థాపన చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేశారని,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన. తర్వాత కెసిఆర్ తలపెట్టిన రెండో దశ మెట్రో ను రద్దు చేయడమే కాకుండా,శిలాఫలకాన్ని కూడా ధ్వంసం చేశారు నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ నాయకులు మారబోయిన రవి యాదవ్,శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## భారతదేశంలో గుండె నిర్మాణ సంబంధిత వ్యాధులు

### అధునాతన వాల్వ్ థెరపీలతో అంతరాన్ని తగ్గించడం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : భారతదేశంలో గుండె ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరుగుతోంది, ముందస్తు రోగ నిర్ధారణ ప్రాముఖ్యత పెరుగుతోంది. అధునాతన చికిత్సా ఎంపికలు అందుబాటులోకి వచ్చాయి. ముఖ్యంగా గుండె కవాటాలను ప్రభావితం చేసే గుండె నిర్మాణానికి సంబంధించిన వ్యాధులు మొత్తం హృదయ సంబంధ వ్యాధుల్లో ప్రధాన భాగంగా ఉన్నాయి. గుండె నిర్మాణానికి సంబంధించిన వ్యాధులు ప్రధానంగా గుండె కవాటాలు, గోడలు మరియు/లేదా కండరాలకు సంబంధించిన సమస్యలను సూచిస్తాయి. ఈ గుండె సంబంధిత సమస్యలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని ప్రభావితం చేస్తున్నాయి. జనాభా వయసు పెరిగే కొద్దీ ఆ సంఖ్య పెరుగుతుందని అంచనా. అనేక గుండె నిర్మాణానికి సంబంధించిన వ్యాధుల్లో మిట్రల్ వాల్వ్‌లో సమస్య వల్ల వచ్చే మిట్రల్ రిగర్జిటేషన్ (ఎమ్ఆర్) సమస్య ఉంది. మిట్రల్ వాల్వ్ గుండె యొక్క రెండు గదుల మధ్య రక్త ప్రవాహాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఈ వాల్వ్ సరిగ్గా మూసుకుపోనప్పుడు రక్తం వెనకకు లీక్ అవుతుంది. దీనివల్ల గుండె పనిచేయడం కోసం సాధారణం కంటే ఎక్కువ శ్రమించాల్సి వస్తుంది. భారతదేశంలో ఎమ్ఆర్ సంభవ రేటు లేనప్పటికీ, అధికారికంగా ఈ వ్యాధి సంబంధిత రికార్డుల నిర్వహణ లేని కారణంగా ఆసుపత్రి డేటా మరియు ఎపిడెమియోలాజికల్ అధ్యయనాలు సాంప్రదాయిక రుమాటిక్ గుండె జబ్బులు, ఆధునిక హృదయనాళ ప్రమాద కారకాలు రెండింటి ద్వారా తలెత్తే ఈ పరిస్థితి యొక్క గణనీయమైన, సంక్లిష్టమైన భారాన్ని చూపుతున్నాయి. సాధారణంగా డీజెనరేటివ్ మరియు ఫంక్షనల్ అనే రెండు రకాల మిట్రల్ వాల్వ్ రిగర్జిటేషన్లు ఉంటాయి. డీజెనరేటివ్ మిట్రల్ రిగర్జిటేషన్ లేదా డీఎమ్ఆర్ విషయంలో తరచుగా వృద్ధాప్య ఇన్ఫెక్షన్లు లేదా ఇతర పరిస్థితుల కారణంగా వాల్వ్ స్వయంగా దెబ్బతింటుంది. దీని చికిత్సలో తరచుగా శస్త్రచికిత్స ద్వారా దానిని బాగు చేయడం లేదా వాల్వ్ మార్చడం చేస్తారు. ఫంక్షనల్ మిట్రల్ రిగర్జిటేషన్ (ఎఫ్ఎమ్ఆర్) విషయంలో గుండె పెద్దదిగా మారి వాల్వ్‌ను ఒకవైపు లాగుతుంది. తద్వారా వాల్వ్ సరైన విధంగా మూసుకోలేదు. ఇది సాధారణంగా గుండె వైఫల్యం లేదా గుండెపోటు ద్వారా సంభవిస్తుంది. రెండు రకాల మిట్రల్ రిగర్జిటేషన్ సందర్భాల్లోనూ శ్వాస ఆడకపోవడం, అలసట మరియు గుండె దడ వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**అధిక-ముప్పు గల రోగులకు కొత్త మార్గం...** సాంప్రదాయిక విధానంలో మిట్రల్ వాల్వ్‌ను బాగు చేయడానికి లేదా మార్చడానికి ఓపెన్-హార్ట్ సర్జరీ చేయడం ఎమ్ఆర్ కోసం ప్రామాణిక చికిత్సగా ఉంది. అయితే రోగులందరూ ఇంత పెద్ద, ఇన్వాసివ్ శస్త్రచికిత్స (పరికరాలు అమర్చేది)ను తట్టుకోలేరు. ముఖ్యంగా వృద్ధులు లేదా ఇటీవలి గుండె వైఫల్యం మరియు ఇతర సంక్లిష్ట ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారికి ఈ శస్త్రచికిత్స నిర్వహించడం సాధ్యపడదు. ముఖ్యంగా క్రియాశీల ఎమ్ఆర్ విషయంలో మందులు కూడా సరిపోకపోవచ్చు. ఓపెన్-హార్ట్ సర్జరీ చేయించుకోలేని లేదా మందులకు మించి మద్దతు అవసరమయ్యే రోగులకు, ట్రాన్స్‌కాథెటర్ ఎడ్జ్-టు-ఎడ్జ్ రిపేర్ (టీఈఈఆర్) అనేది ఒక ప్రముఖ, కనిష్ట ఇన్వాసివ్ చికిత్స ఎంపికగా మారింది. ఛాతీని తెరవడానికి లేదా గుండెను ఆపడానికి బదులుగా వైద్యులు ప్రముఖ హెల్త్‌కేర్ కంపెనీ అయిన అబాట్ అభివృద్ధి చేసిన మిట్రాక్లిప్ విధానాన్ని ఉపయోగిస్తారు. మిట్రల్ వాల్వ్‌ను సరిచేయడానికి కాలులోని సిర ద్వారా డెలివరీ చేయబడే చిన్న క్లిప్‌ను ఉపయోగిస్తారు. ఈ ట్రాన్స్‌కాథెటర్ ద్రావణంతో మిట్రల్ వాల్వ్ క్లిప్‌ను ఇరువైపులా తెరిచి మూసివేయవచ్చు. గుండె మరింత సమర్థంగా పంప్‌ను చేయడంలో ఇది సహాయపడుతుంది మరియు మొత్తం రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. ఈ విధానం మిట్రల్ రిగర్జిటేషన్ను తగ్గించడంలో సహాయపడుతుంది మరియు రోగి ఫలితాలను మెరుగుపరుస్తుంది.

# మహీంద్రా విశ్వవిద్యాలయం, అపోలో హెల్త్‌కేర్ ఒప్పందం

- అలైడ్ హెల్త్ సైన్సెస్ బ్యాచిలర్ ప్రోగ్రామ్‌ల కోసం..
- అధిక డిమాండ్ ఉన్న అనస్తీషియా, ఆపరేషన్ థియేటర్ టెక్నాలజీ, మెడికల్ లాబొరేటరీ, కార్డియోవాస్కులర్ టెక్నాలజీ తదితర కోర్సులు
- అపోలో హాస్పిటల్స్, అనుబంధ హెల్త్‌కేర్ నెట్‌వర్క్‌ల ద్వారా ఉద్యోగావకాశాలు



హైదరాబాద్,మేజర్ న్యూస్ : అలైడ్ హెల్త్ ప్రొఫెషనల్స్ కొరత తీర్చడమే లక్ష్యంగా మహీంద్రా విశ్వవిద్యాలయం, అపోలో హెల్త్‌కేర్ అకాడమీ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందంలో భాగంగా అలైడ్ హెల్త్ సైన్సెస్ బ్యాచిలర్ కోర్సులు అందించనున్నారు. అధిక డిమాండ్ ఉన్న స్పెషలైజేషన్‌లలో ముఖ్యంగా అనస్తీషియా %డ% ఆపరేషన్ థియేటర్ టెక్నాలజీ, మెడికల్ లాబొరేటరీ టెక్నాలజీ, కార్డియోవాస్కులర్ టెక్నాలజీ తదితర కోర్సులు ఉన్నాయి. మహీంద్రా యూనివర్సిటీ ఆధునిక విద్యా వనరులు, అపోలో హెల్త్‌కేర్ అకాడమీ క్లినికల్ నైపుణ్యం కలయికతో ఈ కోర్సులు ఆరోగ్య రంగ అవసరాలకు సరిపోయే గ్రాడ్యుయేట్లను తీర్చిదిద్దనున్నాయి. జాతీయ అలైడ్ %డ% హెల్త్‌కేర్ ప్రొఫెషనల్స్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఈ కోర్సుల పాఠ్యాంశాలు రూపొందించనున్నారు. దీని వల్ల జాతీయ స్థాయి నియంత్రణ నిబంధనలకు అనుగుణంగా విద్యార్థులకు గ్లోబల్ గుర్తింపు కూడా లభిస్తుంది. విద్యార్థులకు అపోలో హాస్పిటల్స్, అనుబంధ హెల్త్‌కేర్ సదుపాయాలలో క్లినికల్ రొటేషన్లు లభిస్తాయి. చివరి సంవత్సరంలో ఇంటర్న్‌షిప్ ఉంటుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, అనేక దేశాల హెల్త్‌కేర్ సిస్టమ్స్.. అలైడ్ హెల్త్ ప్రొఫెషనల్స్ కొరత తీవ్రమవుతోందని హెచ్చరిస్తున్నాయి. జనాభా వృద్ధి, ఆరోగ్య సేవలపై పెరుగుతున్న డిమాండ్ కారణంగా ఈ కొరత బాగా పెరుగుతుంది. ఈ కొత్త కార్యక్రమం విద్యార్థులను నైపుణ్యంతో, ఆత్మవిశ్వాసంతో, మొదటి రోజు నుంచే ఆరోగ్య రంగానికి సేవ చేయగలిగేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తోంది. ఈ సందర్భంగా మహీంద్రా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ యజులు మెదురి మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం ద్వారా అత్యున్నత నైపుణ్యం కలిగిన హెల్త్‌కేర్ ప్రొఫెషనల్స్‌ను తయారు చేయాలన్న మా ఉమ్మడి లక్ష్యం ప్రతిబింబిస్తోందని చెప్పారు. మహీంద్రా యూనివర్సిటీ అకడమిక్ నైపుణ్యం, అపోలో హాస్పిటల్స్ ప్రావీణ్యంతో తక్షణం, దీర్ఘకాలిక ప్రభావం చూపగలిగే గ్రాడ్యుయేట్లను తీర్చిదిద్దడమే మా లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా మహీంద్రా యూనివర్సిటీ, సెంటర్ ఫర్ లైఫ్ సైన్సెస్ ప్రొఫెసర్ %డ% డీన్ డాక్టర్ రాజేందర్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ ఈ ప్రోగ్రామ్‌లు అకడమిక్ కఠినతను ప్రాక్టికల్ అనుభవంతో కలుపుతాయన్నారు. మా విద్యార్థులు నేర్చుకోవడమే కాకుండా, ఆరోగ్య సంరక్షణలో ప్రాక్టీస్ కూడా చేస్తారన్నారు. దీని వల్ల కేవలం ఉద్యోగానికి సిద్ధంగా ఉండటం మాత్రమే కాకుండా, భవిష్యత్తు సవాళ్లకు కూడా సిద్ధంగా ఉంటారని తెలిపారు.

ఈ సందర్భంగా అపోలో హెల్త్‌కేర్ అకాడమీ సీఈఓ శివరామకృష్ణన్ వెంకటేశ్వరన్ మాట్లాడుతూ తరగతి గదిలో నేర్చుకునే విద్య, హాస్పిటల్‌లో ప్రాక్టీస్ మధ్య ఉన్నన్న తేడాను తగ్గించడం పట్ల అపోలో హెల్త్‌కేర్ అకాడమీ కట్టుబడి ఉందన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులు ఆత్మవిశ్వాసం, అనుభవం, అవసరమైన నైపుణ్యాలను సంపాదిస్తారన్నారు. భారత్‌లోనే కాక ప్రపంచవ్యాప్తంగా కూడా విజయవంతంగా నిలబడగలరన్నారు. ఇది మా ప్రపంచవ్యాప్త వర్క్‌ఫోర్స్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో భాగమన్నారు. తద్వారా వచ్చే తరం హెల్త్‌కేర్ ప్రొఫెషనల్స్‌ను తయారు చేయడం, ప్రపంచ ఆరోగ్య వ్యవస్థలకు అర్థవంతమైన సేవ చేయగలిగేలా చేయడం మా లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ %డ% అలైడ్ సైన్సెస్ డీన్ %డ% హెడ్ – అలైడ్ %డ% హెల్త్‌కేర్ ప్రొఫెషన్స్ డాక్టర్ జగదీశ్వరన్ మాట్లాడుతూ మహీంద్రా యూనివర్సిటీలోకి అపోలో ఇమర్సివ్ ట్రైనింగ్ మోడల్ తీసుకురావడం గర్వంగా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యం కలిగిన, స్థానికంగా ప్రభావం చూపగలిగే అలైడ్ హెల్త్ గ్రాడ్యుయేట్లను తయారు చేస్తామని చెప్పారు.

**విద్యార్థులు పొందబోయే ప్రయోజనాలు..** ఇండస్ట్రీ–రిలేవెంట్ కరికులం – అకడమిక్ నిపుణులు, హాస్పిటల్ వైద్య నిపుణులు జాతీయ అలైడ్ %డ% హెల్త్‌కేర్ ప్రొఫెషనల్స్ కమిషన్ మార్గదర్శకాలతో అనుసంధానంగా రూపొందించిన పాఠ్యాంశాలు, మహీంద్రా యూనివర్సిటీ, అపోలో హెల్త్‌కేర్ అకాడమీ నుంచి నైపుణ్యం కలిగిన అధ్యాపకులు, ఆధునిక వసతులు అయిన ల్యాబ్‌లు, తరగతి గదులు, డిజిటల్ లెర్నింగ్ సిస్టమ్స్, వ్యవస్థీకృత క్లినికల్ ట్రైనింగ్ హాస్పిటల్ రొటేషన్లు, చివరి ఏడాది ఇంటర్న్‌షిప్, గ్లోబల్ రెడినెస్ మాడ్యూల్స్ – బ్రిడ్జ్ ప్రోగ్రామ్‌లు, భాషా శిక్షణ, లైసెన్సింగ్ సపోర్ట్, ప్లేస్‌మెంట్ సహాయం అపోలో హాస్పిటల్స్, అనుబంధ నెట్‌వర్క్‌ల ద్వారా, రీసెర్చ్ అవకాశాలు రెండు సంస్థల అధ్యాపకులతో కలిసి పరిశోధన చేయుటకు అవకాశం ఉంది. ఈ అవగాహన ఒప్పందం ద్వారా మహీంద్రా యూనివర్సిటీ, అపోలో హెల్త్‌కేర్ అకాడమీ అలైడ్ హెల్త్ ఎడ్యుకేషన్‌ను అభివృద్ధి చేయడం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హెల్త్‌కేర్ వర్క్‌ఫోర్స్ కొరతను తగ్గించడం పట్ల తమ నిబద్ధతను స్పష్టం చేశాయి.

**మహీంద్రా యూనివర్సిటీ గురించి..** హైదరాబాద్‌లోని మహీంద్రా యూనివర్సిటీ (భారత్) ఒక ప్రైవేట్ విశ్వవిద్యాలయం. 'మెరుగైన ప్రపంచం కోసం, మెరుగైన ప్రపంచ పౌరులను విద్యావంతులను చేయడం' లక్ష్యంతో నడుస్తుంది. ఈ యూనివర్సిటీ రాబోయే సంవత్సరాల్లో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఉన్నత విద్యా రంగంలో వినూత్నతను నడిపించడంలో కీలక పాత్ర పోషించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. మహీంద్రా యూనివర్సిటీ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిన అంశాలు.. ఆధునిక పరిశోధనల ద్వారా కొత్త జ్ఞానం సృష్టించడం, పరిశోధన, ఆవిష్కరణాత్మక భావనను పెంపొందించడం, అనుభవాధారిత విద్య, పరిశ్రమలు, ప్రపంచ అకడమిక్ సంస్థలతో సహకార సంబంధాలు ఏర్పరచడం. ఈ యూనివర్సిటీ ప్రపంచవ్యాప్తంగా 100 పైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తుంది. అగ్రగామి, విశ్వసనీయ మహీంద్రా గ్రూప్‌తో అనుబంధమై ఉంది.

**అపోలో హెల్త్‌కేర్ అకాడమీ గురించి...** అపోలో నాలెడ్జ్‌లో భాగమైన అపోలో హెల్త్‌కేర్ అకాడమీ భారతదేశం అంతా నాణ్యత కలిగిన, ఉద్యోగ అనుకూల హెల్త్‌కేర్ ప్రొఫెషనల్స్ తయారు చేయడంపై దృష్టి పెట్టింది. ఈ అకాడమీ ప్రత్యేకంగా అలైడ్ హెల్త్ సైన్సెస్‌పై దృష్టి సారించింది. ప్రముఖ వైద్య నిపుణులు, అకడమిక్ నిపుణులతో కలిసి రూపొందించిన ప్రాక్టికల్‌గా అనుభవపూర్వక ప్రోగ్రామ్‌లు అందిస్తుంది. అపోలో హాస్పిటల్స్‌తో బలమైన అనుసంధానం వల్ల విద్యార్థులకు ప్రత్యక్ష క్లినికల్ అనుభవం, ఇంటర్న్‌షిప్‌లు, భారత్‌లోనే కాక ప్రపంచవ్యాప్తంగా కెరీర్ మార్గాలు అందుబాటులో ఉంటాయి.

# హస్తినాపురం ఈస్ట్ కాలనీలో ఘనంగా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు

### సోమవారం అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసిన హరితాదన్‌రాజ్‌గౌడ్ దంపతులు

### అమ్మ ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి : హరితాధన్‌రాజ్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని హస్తినాపురం ఈస్ట్ కాలనీలో జై మాతాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మ వారి వద్ద దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం హయత్‌నగర్ మాజీ ఎంపిపి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్ పర్సన్ హరితాదన్‌రాజ్‌గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు ధన్‌రాజ్‌గౌడ్ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. అమ్మ దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఈ సందర్భంగా మాజీ చైర్ పర్సన్ హరితాధన్‌రాజ్‌గౌడ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు.

## దసరా దీపావళి సంక్రాంతి ఆఫర్స్ ప్రకటించిన అనన్య స్విహింగ్ మిషన్

### కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ మిషిన్ ఎండి డా. బార్ల చలం.



కూకట్ పల్లి మేజర్ న్యూస్, : కూకట్ పల్లి లోని అనన్య స్విహింగ్ మిషన్ కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ మిషిన్ 25 సంవత్సరాలు గడిచిన సందర్భంగా ప్రతి కస్టమర్ కి లక్కీ డ్రా ఉంటుందని కంప్యూటర్ ఎంబ్రాయి డింగ్ మిషిన్ ఎండి డా. బార్ల చలం అన్నారు. కూకట్ పల్లి లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా దగ్గర బ్రదర్, సింగర్, ఉష, సౌత్ ఇండియా మొత్తం బ్రాంచీలు ఉన్నాయి అని అన్నారు. అలాగే దసరా,దీపావళి, సంక్రాంతి కి కొన్న వాళ్ళకి 50000 వేలు మెటీరియల్ ఉచితంగా ఇస్తున్నమానరు..... ఇక్కడ మెషిన్ కొనుకునే వారు ఒకసారి కాకుండా ఈ.ఏం.ఐ పద్ధతి లో మీరు అమౌంట్ కోనుకోవచ్చని అన్నారు.

## నవరాత్రి పూజల్లో పాల్గొన్న బీజేపీ మాజీ కార్పొరేటర్ స్వరూప రవి ప్రసాద్ గౌడ్





సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ న్యూ అశోక్ నగర్ జై భజరంగ్ బలి మిత్రమండలి కే. మోహన్ రావు ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో పూజలు నిర్వహించిన బౌద్ధనగర్ మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్ బీజేపీ డివిజన్ అధ్యక్షులు పి. సాయిప్రసాద్ గౌడ్. ఎల్. నారాయణ నగర్ బ్రిడ్జి వద్ద అనిల్ మిత్ర బృందం ఏర్పాటు చేసినటువంటి మండపంలో పూజా మరియు అన్నదాన కార్యక్రమం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు.

## న్యాయవాదుల రక్షణ చట్టాలకై ఉద్యమిస్థాం

### లాయర్స్ ఫోరం అధ్యక్షుడు నర్రి స్వామి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః న్యాయవాదులకు రక్షణ చట్టాలు ఏర్పాటు చేయాలని, జూనియర్లకు 5 వేల రూపాయల ఉపకార వేతనాలు ఇవ్వాలని లాయర్స్ ఫోరం అధ్యక్షుడు, హై కోర్టు న్యాయవాది నర్రి స్వామి డిమాండ్ చేశారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం తామంతా న్యాయవాదల మద్దతుతో పోరాటాలు సాగిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రదాన కోర్టు ఆవరణలో మాట్లాడుతూ రాబోయే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో రక్షణ చట్టాల పై పోటీ చేస్తున్నామని, ప్రతి న్యాయవాది 25 ఓట్లు వేసే అవకాశం ఉంది కాబట్టి మొదటి ప్రాధాన్యత ఓటు నాకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే న్యాయవాదుల సమస్యలు పరిష్కరించడం కోసం కృషిచేస్తానని తెలిపారు. సిద్దిపేట బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు దేవుని రవీందర్ మాట్లాడుతూ నర్రి స్వామి న్యాయవాదుల రక్షణ చట్టాల కోసం నిరంతరం పరితపించి సామాజిక సేవకై అనేక కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ సిహెచ్. జనార్దన్ రెడ్డి, జీవన్‌రెడ్డి, కరీం, శ్రీనివాసచారి, జూనియర్ న్యాయవాదులు పునేందర్, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక వారధిగా నిలిచిన బతుకమ్మ సంబరాలు

● రవీంద్రభారతి వేదికగా రాష్ట్ర భాష, సాంస్కృతిక శాఖ నిర్వహణ ● 29 రాష్ట్రాల నుంచి వచ్చిన మహిళా ప్రతినిధులు





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 29: తెలంగాణ భాష, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో బతుకమ్మ సంబరాలను విభిన్నంగా నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రతినిధులతో పాటు మొత్తం దేశంలోని 29 రాష్ట్రాల నుంచి మహిళా ప్రతినిధులను పిలిచి, వారందరికీ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల గురించి వివరించారు. కల్చర్, లాంగ్వేజ్ ఇండియన్ కనెక్షన్స్ (క్లిక్) అనే సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల నుంచి కన్వీనర్లుగా అన్నపూర్ణ గాడేపల్లి, వీణ కమలపల్లి వ్యవహరించారు. కేరళ నుంచి మనోహర్ నాయర్, కర్ణాటక నుంచి విఠల్ జోషి, వివిధ రాష్ట్రాల నుంచి పరమానంద శర్మ, కల్పేష్ షా, హేమంత్ సింగ్ తదితరులు కూడా నిర్వాహక బృందంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో దసరా నవరాత్రులు తొమ్మిది రోజులూ మట్టితో బొమ్మలను చేసి, అందులో అమ్మవారిని ఆవాహన చేసి పూజిస్తే.. తెలంగాణలో పూలతో బతుకమ్మలను చేసి సద్దుల బతుకమ్మ, ఎంగిలిపూల బతుకమ్మ.. ఇలా పలు రకాలుగా ఆరాధిస్తారని పేర్కొన్నారు. రెండూ ప్రకృతికి సంబంధించినవే ప్రకృతిని ఆరాధించడమే దసరా నవరాత్రుల ప్రధాన ఉద్దేశమన్నారు . ఇతర రాష్ట్రాల్లోనూ దీనికి దాదాపు దగ్గరగానే నవరాత్రుల సంబరాలు ఉంటాయని తెలిపారు. తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఇంతమంది మహిళలను వివిధ రాష్ట్రాల నుంచి తెలంగాణకు పిలిపించి వారికి బతుకమ్మ ఉత్సవాల గురించి వివరించడం సంతోషదయకమన్నారు. తెలంగాణ సంస్కృతిని పరిచయం చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల దేశవ్యాప్తంగా ఒకరి సంస్కృతి గురించి మరొకరు తెలుసుకోవడం, పరస్పర సంబంధాలు పెంపొందించుకోవడం సాధ్యమవుతాయన్నారు. సాధారణంగా ఇలాంటి సంబరాలు దేశంలో ఏదో ఒక ప్రాంతానికే పరిమితం అయినట్లు కనిపించినా, అంతర్గతంగా చూస్తే అన్ని రాష్ట్రాల్లోనూ ఇలాంటి ఉత్సవాలు ఏదో ఒక రూపంలో ఉంటాయని, వాటిని అందరూ తెలుసుకోవడం అవసరమన్నారు . తెలంగాణ భాష, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ.. తెలుగు సాంస్కృతి సంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేయాలన్నారు. కార్యక్రమంలో శ్రీదీప్తి నృత్యాలయం, హంస ఇన్‌స్టిట్యూషన్, వరలక్ష్మి అండ్ గ్రూప్ తరపున సుమారు 60 మంది కూచిపూడి నృత్యకారిణులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పూజలు





అమీర్ పేట,మేజర్ న్యూస్:దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా వివిధ అలంకారాలలో అమ్మవారికి విశేష పూజలు జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో సోమవారం మాజీమంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తన నియోజకవర్గ పరిధిలోని అమీర్ పేట,సనత్ నగర్ డివిజన్లలో ఏర్పాటు చేసిన పలు దుర్గామాత మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమీర్ పేటలోని కుమ్మరి బస్తీ,బిజెఆర్ నగర్ కమిటీ హాల్, ఎస్ఆర్ నగర్ క్వార్టర్స్, బాపూనగర్‌తో పాటు సనత్ నగర్ డివిజన్‌లోని సుభాష్ నగర్, తులసి నగర్ వంటి ప్రాంతాల్లోని దుర్గామాత మండపాలలో ఆయన పూజల్లో పాల్గొన్నారు.పూజల అనంతరం ఆయా మండపాల నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాలలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు హన్మంతరావు,కొలన్ బాల్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్ ముదిరాజ్,నాయకులు నామన సంతోష్ కుమార్,అశోక్ యాదవ్, పీయూష్ గుప్తా,కొలన్ భూపాల్ రెడ్డి,ఆంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డు కాలనీలో సినీనటి మిరాయ్ సినిమా హీరోయిన్ రితిక నాయక్ సందడి

## మహిళలు పెద్ద ఎత్తున హీరోయిన్ చూసేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం హౌసింగ్ బోర్డు కాలనీలో సినీనటి మిరాయ్ సినిమా హీరోయిన్ రితిక నాయక్ సందడి చేశారు. సోమవారం సినీ నటి రీతిక నాయక్ తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి స్థానిక మీ మా జ్యువెలరీ షోరూంను కేపిహెచ్బి కాలనీ లోని 3వ ఫేజ్ లో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం బంగారం ధరలు ఆకాశం తాకుతున్న వేల వినియోగదారులకు అందుబాటులో ఉండేలా డిజైన్ల ఉన్నాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 2 షో రూమ్స్ ఉండగా తెలంగాణ మొదటి షో రూమ్ ను నెలకొల్పామని నిర్వాహకులు మీ మా సుధాకర్ వెల్లడించారు. సరసమైన ధరలో వివిధ రకాల డిజైన్లతో ప్రతి ఒక్కరికి నచ్చేలా కష్టం ఇది కూడా చేస్తామని అన్నారు. తమ ప్రత్యేక వచ్చి రాగి తో ఆభరణాలు తయారు చేసి వాటి మీద 24 క్యారెట్స్ గోల్డ్ షీట్ తో తయారు



చేస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. రెండు గ్రాముల నుండి బంగారు ఆభరణాలు ప్రారంభించి వినియోగదారులకు అవసరమైన విధంగా అన్ని రకాలుగా తయారు చేస్తామని తెలిపారు. బయట 100 గ్రాముల తో తయారు చేసే ఆభరణాలు తో పోలిస్తే మా దగ్గర 10 గ్రామాలు చేసి ఇస్తాం అన్నారు. వాటి నాణ్యత,నిర్వహణ కూడా సులభం అని 4 తరాలు అయిన కూడా అలానే ఉంటాయని వాటికి మా భరోసా అని వెల్లడించారు

# సరస్వతి మాటగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

## భక్తి శ్రద్ధలతో చిన్నారుల పూజలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి బీదల బస్తీ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రిని పురస్కరించుకొని 8వ రోజు అమ్మవారు సరస్వతి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా చిన్నారులు భక్తి శ్రద్ధలతో సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు భక్తులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

● ఘనంగా వడ్డేపల్లి ఇంట్లో సద్దుల బతుకమ్మ వేడుకలు ● అతిపెద్ద బతుకమ్మతో ఊరేగింపు, ఆటపాటలు నిమజ్జన కార్యక్రమం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఇంట్లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి అతిపెద్ద బతుకమ్మను వివిధ రకాల పూలతో అందంగా అలంకరించి పవిత్రంగా పూజలు చేసి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా బతుకమ్మను తీసుకువెళ్లి కూకట్ పల్లిలో ఒకచోట ఉంచి అక్కడ బతుకమ్మ చుట్టూ



కుటుంబ సభ్యులు ఆడి పాడి అనంతరం ఐడియల్ చెరువులో నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎల్బీ నగర్ డిసిపి ప్రవీణ్ కుమార్‌ని సన్మానించిన జిహెచ్‌ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్‌బీ నగర్ డీసీపీగా సుమారు 20 నెలలపాటు ప్రజాసేవలో విశిష్టమైన సేవలు అందించిన ప్రవీణ్ కుమార్ రెడ్డి బదిలీ పై జాయింట్ డైరెక్టర్ యాంటీ కరప్షన్ బ్యూరోగా గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిహెచ్‌ఎంసి ఫ్లోర్ లీడర్ ,లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త పదవిలో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత పదవులు పొందాలన్నారు. కార్యక్రమంలో పల్సమ్ శ్రీధర్ గౌడ్,ప్రవీణ్ రెడ్డి,శ్రీనాథ్ రావు,రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

## పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి







చందానగర్, మేజర్ న్యూస్: చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారాం చెరువు వద్ద ల నిర్వహించిన సద్దుల బతుకమ్మ పండుగ సంబరాల్లో ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమైన బతుకమ్మ పండుగను అన్ని అన్నారు . మహిళలు, యువతులు, చిన్నారులు పట్టు వస్త్రాలు, నూతన వస్త్రాలతో సాంప్రదాయబద్దంగా తయారై తెలంగాణ ఆటపాటలతో బతుకమ్మ ఆడారు. తీరొక్క పూలు, బంతి పూలతో సద్దుల బతుకమ్మను తయారు చేసి ప్రధాన కూడళ్ల వద్ద ఉంచి బతుకమ్మలకు ప్రత్యేక పూజలు చేశారు. తరతరాలుగా ఆడపడుచులు బతుకమ్మ ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తూ ఆనందంగా ఆడుకునే పండుగ. తెలంగాణ ఆడపడుచులకు ఎంతో ఇష్టమైన పండుగ బతుకమ్మ అన్ని అన్నారు. తెలంగాణ ఆడ బిడ్డల ఆత్మ గౌరవం ఈ బతుకమ్మ పండుగ .ఆడ బిడ్డలను,అల్లుండ్లను ఇంటికి పిలిచి కానుకలు ఇవ్వడం ఈ పండుగ ఆచార సంప్రదాయం బంధుమిత్రులతో ఆనందంగా జరుపుకునే పండుగలు సద్దుల బతుకమ్మ,దసరా పండుగలు.ఈ కరోనా మహమ్మారి నుండి మనల్ని రక్షించాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను అన్ని అన్నారు.అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాను అన్ని అన్నారు.ఈ కరోనా మహమ్మారి దృష్ట్యా మాస్కులు ధరిస్తూ,భౌతిక దూరం పాటిస్తూ ఈ పండుగలని జరుపుకోవాలి మరోసారి ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ,దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, రాజు, భగత్, %వీణ% ఇబ్రహీం,జిల్లా గణేష్, కాశినాథ్ యాదవ్, నరేందర్ బల్లా, కంది జ్ఞానేశ్వర్, తులసి దాస్, శ్రావణ్, వీరేందర్, అర్జున్ మరియు నాయకులు,కార్యకర్తలు, మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ హృదయ దినోత్సవ వాకథాన్‌ను నిర్వహించిన కేర్ హాస్పిటల్స్

## వాకథాన్ లో పాల్గొన్న అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి డాక్టర్ నైనా జైస్వాల్





హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: గుండె ఆరోగ్యం గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం తో పాటు,చురుకైన జీవనశైలిని అలవరచుకునేలా ప్రోత్సహించడానికి నాంపల్లి కేర్ హాస్పిటల్స్ ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా వాకథాన్‌ను విజయవంతంగా నిర్వహించింది. ఉదయం 8 గంటలకు కేర్ హాస్పిటల్స్ ప్రాంగణం నుంచి ప్రారంభమైన వాకథాన్ పబ్లిక్ గార్డెన్ వరకు వెళ్లి తిరిగి ఆసుపత్రి క్యాంపస్‌కు చేరింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది,స్థానికులు, ఫిట్‌నెస్ అభిమానులు,ఆరోగ్య నిపుణులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి డాక్టర్ నైనా జైస్వాల్ హాజరయ్యారు. అలాగే క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ సీఎఫ్ఓ విశాల్ మహేశ్వరి పాల్గొన్నారు. డాక్టర్ అమన్ సల్వాన్, డాక్టర్ అమీన్ ఉద్దీన్, డాక్టర్ సంజీవ్ రావు, డాక్టర్ నషీద్ అలీ,డాక్టర్ (లెఫ్టినెంట్ కల్నల్)ప్రభాకర్, డాక్టర్ ఉషా రాణి, డాక్టర్ సీమా, డాక్టర్ ఆశిష్ మాథుర్ వంటి సీనియర్ వైద్యులు, నాంపల్లి కేర్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ శశికాంత్ అగ్సారే, సంతోష్ శుక్లా ఈ గుండె ఆరోగ్య కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నైనా జైస్వాల్ మాట్లాడుతూ, “మన హృదయం మన చేతుల్లోనే ఉంటుంది. బలమైన హృదయం ఉంటేనే బలమైన జీవితం ఉంటుంది.ఆరోగ్యకరంగా జీవించడం త్యాగం కాదు, అది సమతుల్యతతో ఆనందంగా ఉండే జీవన విధానం. తాజా, ఆరోగ్యకరమైన ఆహారం తినడం, ఎక్కువ కదలిక ఉండేలా చూసుకోవడం, ఉప్పు–చక్కెర తగ్గించడం,పొగ తాగడాన్ని పూర్తిగా మానేయడం వంటి చిన్న మార్పులు పెద్ద ఫలితాలు ఇస్తాయి. ప్రతిరోజూ చిన్న నడక కూడా జీవితానికి కొత్త సంవత్సరాలను జోడించగలదు, ప్రతి రోజూ కొత్త చిరునవ్వులను పంచగలదు. ఈరోజు వాకథాన్ మనందరికీ ఒక గుర్తు%–%నివారణ ఎప్పుడూ చికిత్స కంటే మంచిది. ఫిట్‌నెస్ వైపు వేసే ప్రతి అడుగు,ఆరోగ్యకరమైన సంతోషకరమై న రేపటి వైపు ఒక అడుగ అన్నారు.

# శ్రీ దుర్గా మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే గాంధీ





మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీలో మెగా పోలీస్ అపార్ట్మెంట్స్ ఆదిత్య ఫార్చ్యూన్ హైట్స్ ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా మాత అమ్మవారిని ఎమ్మెల్యే గాంధీ స్థానిక వాసులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలు ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని, అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో , శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే గాంధీ ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు,కాలనీ వాసులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చెడుపై మహా విజయం “భక్తి శక్తి”

## - ఘనంగా ప్రారంభమైన సంగీత నృత్యోత్సవాలు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 29 : నవరాత్రి అర్థాన్ని బెంగుళూరు కూచిపూడి కళాకారులు చక్కటి నృత్య రూపకంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు. చెడు పై విజయమే నవరాత్రి అని చాటి చెప్పారు. తెలంగాణ సంగీత నాటక అకాడమి ఆధ్వర్యంలో సోమవారం రవీంద్రభారతిలో సంగీత నృత్యోత్సవాలు – బతుకమ్మ సంబురాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ సంగీత నాటక అకాడమి అధ్యక్షురాలు ఆచార్య డాక్టర్ అలేఖ్య పుంజాల, నాట్య గురు వీణామూర్తి విజయ్ జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. బతుకమ్మ సంబురాలులో భాగంగా మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో తొలిరోజు బెంగళూరు కు చెందిన ప్రముఖ నాట్యగురు వీణామూర్తి విజయ్ శిష్య బృందం భక్తి శక్తి పేరిట వివిధ కూచిపూడి నృత్యాంశాలు ప్రదర్శించి అలరించారు. పూర్వరంగ సంప్రదాయ విధితో తమ ప్రదర్శనలు ప్రారంభించడం ఆకర్షించింది. పవిత్ర జలం, రంగోలి, ధూపం, దీపం, జాగ్రాలతో వేదికను శుద్ధి చేసే ఈ నృత్యాంశం ఆసక్తికరంగా సాగింది. అనంతరం సిద్దేంద్ర యోగి మాధవాచార్యులు ఉడిపి మఠం నుంచి భాగవతం ఆధారంగా తీసుకున్న శివ తరంగం డాక్టర్ వీణామూర్తి నృత్య దర్శకత్వంలో ప్రదర్శించి కళ్ళను కట్టిపడేసారు. ఈ శివ తరంగం భక్తి జ్ఞానం కర్మ యోగం భావోద్వేగాల సమ్మేళనంగా కొనసాగింది. అనంతరం త్యాగరాజ అమరకృతి “బాల కనక మాయ చెల”ను నర్తకి శ్యామకృష్ణ అద్భుతంగా ప్రదర్శించి కరతాళ ధ్వనులు అందుకున్నారు. తెలంగాణ జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో గద్వాల్ కు చెందిన కళాకారులు నవ దుర్గ తోలు బొమ్మలాట ప్రదర్శించి ఉర్రూతలూగించారు. ముఖ్యఅతిథిగా మార్గదర్శి ఎండి శైలజా కిరణ్ పాల్గొని కళాకారులను సత్కరించి అభినందించారు. బతుకమ్మ సంబు రాలు, కళలు సంస్కృతి సంప్రదాయాలు అందరిలో ఐక్యతాభావాన్ని ప్రేమను పెంపొందిస్తాయని అన్నారు. సంప్రదాయాలు కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణ సంగీత నాటక అకాడమి చైర్ పర్సన్ ఆచార్య డాక్టర్ అలేఖ్య పుంజాల మాట్లాడుతూ.. ప్రతిభ వున్న కళాకా రులందరికి వేదిక కల్పించి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. బతుకమ్మ సంబు రాలు సాంస్కృతిక మార్పిడి లో భాగంగా జాతీయ స్థాయిలో సంగీత నృత్యోత్స వాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆర్.వినోద్ కుమార్ పర్యవేక్షించారు.

# ఎనిమిదవ రోజు సరస్వతి దేవి రూపంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : విజయదశమి మహోత్సవంలో భాగంగా ఎనిమిదవ రోజు సరస్వతి దేవి అమ్మవారు రూపంలో శ్రీ కనకదుర్గమ్మ భక్తులకు దర్శనం ఇచ్చారు. సోమవారం నిజాంపేట్ లో వెలసినటువంటి పురాతనమైనటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి, లీడర్ కొలన్ నరసింహారెడ్డి వారి ధర్మపత్ని పద్మమ్మ, కొలన్ యాదిరెడ్డిలు అద్భుతమైనటువంటి శ్రీ సరస్వతి దేవి పాసుపతం హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు సరస్వతి దేవి అమ్మవారిని దర్శించుకున్నట్లయితే సకల విద్యప్రాప్తి, అన్నింటా జయము, రాజకీయ అధికారప్రాప్తి,్ఞనము కలుగునని అన్నారు. ఓ పక్క ప్రసాదాలతో మంగళ తోరణాలతో మంగళ వాయిద్యాలతో అమ్మవారి యొక్క విజయదశమి అంగరంగ వైభవంగా జరుగుచున్నవని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలన్ భద్ర రెడ్డి, బొర్రా అశోక్, కడియాల ఇందిరా, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, సురేష్ యాదవ్, రాము, విష్ణువర్ధన్ రెడ్డి, నిజాంపేట్ గ్రామ పెద్దలు, గ్రామస్తులు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

# అక్రమంగా షెడ్ల నిర్మాణం

● నాగోల్, మన్సూరాబాద్ డివిజన్లలో కుప్పలుగా వెలుస్తున్న అనుమతులులేని షెడ్లు ● అడిగిన వారిపై దౌర్జన్యానికి పాల్పడుతున్న నిర్మాణదారులు ● విషయం తెలిసినా కూడా పట్టించుకోని అధికారులు ● ఆమ్యామ్యాలకు అలవాటుపడ్డారనే ఆరోపణలు



హయత్ నగర్, మేజర్ న్యూస్ః అక్రమ నిర్మాణాలు పలువురికి కాసులు కురిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. చర్యలు చేట్టాల్సిన అధికారులు, అడ్డుకోవాల్సిన ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా నాగోల్, మన్సూరాబాద్ డివిజన్లలో కుప్పలు తెప్పలుగా వెళ్తున్నా ఆమ్యామ్యాలకు అలవాటుపడే అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు స్థానికులు అక్రమ నిర్మాణదారులను ప్రశ్నించగా, తమకు జీహెచ్ ఎంసీ పర్మిషన్లు ఇచ్చారంటూ అడిగిన వారిపై దౌర్జన్యానికి పాల్పడుతుండడం గమనార్హం.

**నాగోల్, మన్సూరాబాద్ డివిజన్లలో అనుమతులులేని షెడ్లు..** నాగోల్, మన్సూరాబాద్ డివిజన్లలోని ప్రధాన రహదారులు, ఆయా కాలనీల రోడ్లను ఆనుకుని అనుమతులు లేని షెడ్ల నిర్మాణాలు వెలుస్తున్నాయి. అక్రమ నిర్మాణాలను అడ్డుకోకపోవడంతో వ్యాపార కేంద్రాలు వెలిశాయి. వ్యాపార కేంద్రాలకు ట్యాక్స్‌ను విధించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం, అక్రమ నిర్మాణాలపై రెట్టింపు పన్నులు విధించకపోవడంతో అనుమానాలకు తావిస్తున్నది. అక్రమ నిర్మాణాలపై అధికారులకు స్థానికులు చెబుతున్నా, మిన్నకుండిపోవడంతో ఆమ్యామ్యాలకు అలవాటుపడి పట్టించుకోవడం లేదనే అనుమానాలు రెట్టింపవుతున్నాయి. అయితే నిర్మాణాలు చేపట్టిన



వారిపై చర్యలు చేపట్టడం, అక్రమ నిర్మాణదారులకు 200 శాతం ట్యాక్స్ వేయాల్సిన అధికారులు, అసలు ట్యాక్స్ విధించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు



చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని, పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**విజిలెన్స్ విచారణతోనే అక్రమదందాకు అడ్డుకట్ట..** అక్రమ నిర్మాణాలు, ట్యాక్స్ విధింపుల నిర్లక్ష్యంపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణ చేపడితేనే విషయం వెలుగులోకి వస్తుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం, ఒక్కటి కూడా అక్రమ నిర్మాణం కూల్చివేయకపోవడం, నోటీసులతోనే సరిపెట్టడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## ఇందిరమ్మ క్యాంటీన్ల ప్రారంభం

### పేద ప్రజలకు ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం – మంత్రి పొన్నం ప్రభాకర్



ఎర్రగడ్డ / రహమత్‌నగర్.. కార్మికులు, పేద ప్రజల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యఉద్దేశం ఇందులో భాగంగా నేడు ఇందిరమ్మ క్యాంటీలలో ఉదయం టిఫిన్స్, మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రజా సంక్షమం పథకంలో భాగంగా రహ్మత్‌నగర్ డివిజన్ కార్మికనగర్ అలాగే ఎర్రగడ్డ డివిజన్ కళ్యాణ్‌నగర్ లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరా క్యాంటీన్లను పొన్నం ప్రభాకర్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ పథకం ద్వార కేవలం ఐదు రూపాలయకే ఉదయం టిఫిన్స్ మధ్యాహ్నం భోజనం అంధిస్తున్నాము. ఈ పథకం అమలులో జీహెచ్‌ఎంసీ శాఖ అల్పాహారానికి 14, భోజనానికి 24.83 రూపాయల భారం భరించి ఐదు రూపాయలకే టిఫిన్స్, భోజన సౌకర్యం కల్పించడంతో ప్రభుత్వంపై కొంత భారం పడినా పేద ప్రజలు కడుపు నిండా తింటారన్న సంతోషం కలిగుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తు రేషన్ కార్డు లేని ప్రతీ కుటుంబానికి కాంగ్రేస్ ప్రభుత్వం కార్డులు అంజేయడంతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ముఖ్యంగా ప్రతీ సంక్షేమ పథకాల అమలులో మహిళలను భాగస్వాములను చేస్తు వారిని కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ కమీషనర్ ఆర్.వి.కర్ణన్, జోనల్ కమీషనర్ హేమంత్, సర్కిల్ 19 డిప్యూటీ కమీషనర్ రజినీ కాంత్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి, ఎర్రగడ్డ డివిజన్ రహ్మత్‌నగర్ డివిజన్‌కు చెందిన కాంగ్రేస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక బతుకమ్మ పండుగ

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్, : తెలంగాణ ప్రజల జీవన విధానంలో నుంచి పుట్టిన ప్రకృతి పండుగే బతుకమ్మ పండుగ అని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం కూకట్ పల్లి రంగదాముని చెరువు వద్ద అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ కార్యక్రమం జరిగింది... ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, స్థానిక కార్పొరేటర్లు .. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు... ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు... కూకట్ పల్లిలో 20 నుండి 30 అడుగుల బతుకమ్మలు ఆకట్టుకున్నాయి.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూకట్ పల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం బతుకమ్మ కార్యక్రమం ఘనంగా జరుపుకుంటాం అని ఆడపడుచులకు ప్రత్యేకమైన బతుకమ్మ పండుగ రోజు పోలీస్ ఆంక్షలు పెట్టొద్దు అని గత సంవత్సరం రాత్రి 9 గంటల వరకే పోలీసులు బతుకమ్మలు తీసేశారు అని అన్నారు... బతుకమ్మ పండుగ పార్టీలకు అతీతంగా చేయాలి తప్ప రాజకీయం చెయ్యొద్దు అని అన్నారు...ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి...ఈ సందర్భంగా అత్యంత సుందరంగా తీర్చిదిద్ది న బతుకమ్మలకు చిన్నారులకు మెమెంటూలు ఇచ్చి సత్కరించారు



## ఘనంగా 'సద్దుల బతుకమ్మ'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని శివాజీ నగర్, బృందావన్ కాలనీలలో స్థానిక మహిళలు సద్దుల బతుకమ్మ పండుగ ను ఆనందోత్సాహాల నడుమ సంప్రదాయ బద్ధంగా, ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ముఖ్య అతిథిగా హజరై, స్థానిక మహిళలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వారితో కలిసి ఆమె కూడా బతుకమ్మ పాటలు పాడుతూ సరదాగా గడిపారు



## బల్కంపేటలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:బల్కంపేట ఎల్లమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డు ఆధర్వంలో బతుకమ్మ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.ఈ మేరకు బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థాన ట్రస్ట్ బోర్డు ఆధ్వర్యంలో ఆట పాటలతో మహిళలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పీసీసీ వైస్ ప్రెసిడెంట్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ ముఖ్య అతిథిగా హాజరై కోట నీలిమ బతుకమ్మ ఆడారు.ఈ సందర్భంగా బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకుని కోట నీలిమ మాట్లాడుతూ..బతుకమ్మ వేడుకలు తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక సమిష్టి చైతన్యానికి ప్రతీక అని అన్నారు.నవ చైతన్యంతో జీవనాన్ని అనుగ్రహించే ప్రాణ శక్తి ఈ బతుకమ్మ అని,పుష్పాలతో దైవాన్ని ఆరాధించడం మామూలు విషయం కాదన్నారు.ఇలా పూల అమరికతో దైవ స్వరూపంగా భావించి పూజించడమే ఈ బతుకమ్మ విశిష్టత అని పేర్కొన్నారు.పూలను పూజించే గొప్ప సంస్కృతి సాంప్రదాయం మన తెలంగాణలోనే ఉందని కొనియాడారు.సమస్త ప్రకృతికి సూచికగా పూలదొంతరలను పేర్చి నవరాత్రుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మను ఆట, పాటలతో ఆరాధిస్తామన్నారు.అనంతరం బతుకమ్మ ఆడిన మహిళలకు,యువతులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో బల్కంపేట ఆలయ సిబ్బంది, ట్రస్ట్ బోర్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు,మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.





దేశ ప్రగతికి ప్రధాని నరేంద్ర మోడీ చేసిన కృషిని వివరిస్తూ మంగళవారం హైదరాబాద్ లోని హైటెక్స్ లో మనోజ్ ముంతసిర్ తో ప్రదర్శింపబడే సంగీత విభావరికి హాజరు కావాలని ప్రముఖులను కలిసి ఆహ్వాన పత్రికను అంద జేసిన వినాయక్ నగర్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మల్కాజిగిరి, మేజర్ న్యూస్:

# అన్న ప్రసాద వితరణలో 'ఉప్పల'





హయత్ నగర్, మేజర్ న్యూస్: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాగోల్ బండ్లగూడలోని జయపురి కాలనీ సర్వే నెంబర్ 58 లో సోమవారం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త ప్రారంభించారు. అంతకు ముందు ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద వితరణలో పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో నవీన్, వెంకటేష్, శ్రీనివాస్, అశోక్, నాగోల్ వైశ్య సంఘం అధ్యక్షుడు మధు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు దుర్గామాత అమ్మవారు సరస్వతి దేవి అవతారంలో కనిపించిన సందర్భంగా యూసుఫ్ గూడా బస్తీ పోచమ్మ టెంపుల్ దగ్గర, జూబ్లీహిల్స్ లో వివిధ ప్రాంతాల్లో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొని.. అనంతరం బడి పిల్లలకు పుస్తకాలు.. పెన్నులు.. పెన్సిల్స్..ప్యాడ్స్ ను అందజేసిన చేసిన ప్రజా నాయకుడు..జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జూబ్లీహిల్స్ కంటెస్టడ్ ఎంఎల్ఏ నవీన్ యాదవ్.జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్.

## భారీ స్థాయి మూవీ పైరసీ రాకేట్‌కు పాల్పడుతున్న ఐదుగురు ఘరానా నిందితులను పట్టుకున్న హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భారీ స్థాయి మూవీ సైరసీ రాకేట్ కు పాల్పడుతున్న ఐదుగురు ఘరానా నిందితులను నగర సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టుచేసినట్లు నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నగర పోలీస్ కమీషనర్ ఈ కేసుకు సంబంధించి మాట్లాడుతూ పైరసీ భారతీయ సినీ పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపుతుందని,భారీ ఆర్థిక నష్టాన్ని కలిగించి,అభివృద్ధిని అడ్డుకుంటుందని,2023లో భారతీయ వినోద పరిశ్రమపై పైరసీ కారణంగా సుమారు రూ.22,400కోట్ల మేరకు నష్టం వాటిల్లిందన్నారు. సినీమా థియేటర్లలో,ఓటిటి ప్లాట్ ఫామ్‌లలో పైరెట్ అయిన కంటెంట్ కారణంగా జరిగిన నష్టాలుకూడా ఉన్నాయని,సాధారణంగా ఓటిటిలో సినిమా విడుదల కావడానికి 6-8 వారాలు పడుతుందని,అప్పటివరకు ప్రజలు వేచి ఉండరని, నిర్మాతలు తమ కష్టార్జిత డబ్బులతో సంవత్సరాల తరబడి సినిమాలు తీస్తారని,నటులను నియమించుకుని,పరికాలలరు అద్దెకు తీసుకుని,సినీమాను ప్రచారం చేస్తారని,కాని వారు పూర్తిగా మార్కెట్‌లోకి తీసుకువెళ్ళెలోపే పైరసీ సినీమాలు విడుదలై,వారి న్యాయబద్ధమైన ఆదాయాన్ని దోచేస్తాయన్నారు. జూన్ నెల5వ తేదిన తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ హైదరాబాద్‌లోని యాంటీ-వీడియో పైరసీ సెల్ తరపున యర్ర మనీంద్రబాబు ఫిర్యాదు మేరకు,మే,9వ తేదిన విడుదల అయిన "సింగిల్" సినీమా,మే,1వ తేదిన విడుదలైన "హీట్ ది థర్డ్ కేస్ " సినీమా పైరసీకి గురై, విడుదలైన మొదటి రోజునే అక్రమంగా ఆన్‌లైన్‌లో చలామణి అయిందని ఆయన సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆయన చెప్పారు. కేసును నమోదు చేసుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు పైరెటెడ్ హెచ్‌డి కాపీలు,తమిల బ్లాస్టర్స్,5మూవీజ్,రుజ్,1తమిల్ ఎంబివంటి ప్రాచుర్యం పొందిన పైరసీ వేదికల్లో గుర్తించబడ్డాయని, ప్రాథమిక ఫోరెన్సిక్ వాటర్ మార్కింగ్ ఫలితాలు ఈ లీకెజ్ థియేటర్ల నుంచే జరిగినట్లు సూచించాయన్నారు. పైన పేర్కొన్న ఫిర్యాదు మేరకు తమ పోలీసులు ఈకేసును ఐ.టి. చట్టంలోని సెక్షన్ 66 (సి) 66(2),బిఎన్‌ఎస్ చట్టంలోని సెక్షన్ 318(4)ఆర్/డబ్ల్యు 3 (5),338,కాపీరైట్ చట్టంలోని సెక్షన్ 63,65,సినీమాటోగ్రాఫ్ చట్టం 1952 (2008)లోని సెక్షన్ 6-ఏఏ,6ఎబికింద నమోదుచేసి ధర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కేసులో బీహార్‌కు చెందిన అశ్వనికుమార్(21),తమిళనాడుకు చెందిన సివిల్ ఇన్ఫంట్ రాజ్ అమలదాస్ (32),ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జాన కిరణ్‌కుమార్ (29),తమిళనాడుకు చెందిన సుధాకరన్ (3),బీహార్‌కు చెందిన అర్సలాన్ అహ్మద్ (23)లను తమ పోలీసులు అరెస్టు చేసినట్లు నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు. ఈ సమావేశంలో సైబర్ క్రైమ్ డి.సి.పి. ధారా కవిత,ఏ.సి.పి. శివమారుతి తదితర అధికార ,సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమవారం నగర పోలీస్ కమీషనర్ కార్యాలయానికి ప్రముఖ సినీ నటుడు చిరంజీవి,సినీ నటులు వెంకటేష్, నాగార్జున,నానీ, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన వి. వేంకటరమణరెడ్డి,(దిల్ రాజు)తోపాటు పలువురు సినీ రంగ ప్రముఖులు ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్‌నుకల్సి పైరసీరాకేట్‌కు పాల్పడుతున్న నిందితులమీద కఠిన చర్యలు తీసుకోవాలని, పైరసీకి పూర్తిగా అడ్డుకట్ట వేయాలంటూ వారు ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్‌నుకల్సి ఫిర్యాదు చేశారు.

## చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు

- ముఖ్య అతిథిగా హాజరైన కేంద్రమంత్రి .జి.కిషన్ రెడ్డి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: బతుకమ్మ వేడుకలు ఆటపాటలతో ఖైరతాబాద్ లో బతుకమ్మ సంబరాలు కనుల పండుగగా అడిపాడుతూ ఆగస్టు. ఖైరతాబాద్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలకు ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి .జి.కిషన్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.గౌతమ్ రావు,మహిళ మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా.శిల్పా రెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకాల దీపక్ రెడ్డి, జిల్లా పదధికారులు, మహిళ మోర్చా నాయకురాలు, బీజేవైఎం నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ అని ఎర్రబెల్లి రజిని అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ లోని శిల్పా బృందావనం కాలనీలో ఎర్రబెల్లి రజనీ ఆధ్వర్యంలో మాధవి, పద్మ, సౌజన్య, షాలిని, వినీలా, సరస్వతి, మైథిలి, రాధిక, బేబీ ఆయిషి, దివిషా, అర్చన తదితరులు కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆట పాటలతో సద్దుల బతుకమ్మ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు.

# ఈకెన్ ఆర్ఆర్ కేబుల్ ప్రైమ్ వాలీబాల్ లీగ్ భాగస్వామ్యం సీజన్ 4లో కొత్త ఉత్సాహం

గచ్చిబౌలి మేజర్ న్యూస్: భారత వాలీబాల్ ప్రపంచానికి కొత్త శక్తి, ఉత్సాహాన్ని అందిస్తున్న ఆర్ఆర్ కేబుల్ ప్రైమ్ వాలీబాల్ లీగ్ (పీవీఎల్) నాలుగో సీజన్‌కి మరో ప్రముఖ బ్రాండ్ చేరింది. పారగాన్ ఫుట్‌వేర్ సమూహంలోని ఈకెన్ బ్రాండ్ ఈ సీజన్‌కు అధికారిక భాగస్వామిగా నిలుస్తుందని హైదరాబాద్‌లో ఘనంగా ప్రకటించారు. దేశవ్యాప్తంగా వాలీబాల్ ప్రాచుర్యాన్ని మరింత పెంచే ఈ లీగ్‌లో భాగమవడం ద్వారా ఈకెన్ తన ఉత్సాహభరితమైన, యూత్‌ఫుల్ ఇమేజ్‌ను మరింత బలపరుచుకుంది. రాబోయే అక్టోబర్ 2 నుంచి 26 వరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరగబోయే ఈ నాలుగో సీజన్‌లో దేశంలోని 10 జట్లు తలపడనున్నాయి. మొత్తం 38 హై-ఇంటెన్సిటీ మ్యాచ్‌లు జరగనున్న ఈ టోర్నమెంట్ దేశ క్రీడాభిమానులను మంత్ర ముగ్ధులను చేయనుంది. ఈ పోటీలు సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో హిందీ, తెలుగు, మలయాళం, ఇంగ్లీష్ భాషల్లో ప్రత్యక్ష ప్రసారం కానుండగా, లీగ్ అధికారిక యూట్యూబ్ ఛానెల్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది ప్రేక్షకులు వీక్షించే అవకాశం ఉంది. ఈకెన్ తన వీకెండ్ ఎవరీ డే అనే బ్రాండ్ ఫిలాసఫీ ద్వారా ప్రతిరోజూ ఉత్సాహం, స్ఫూర్తి, ఫ్యాషన్ కలయికను ప్రోత్సహిస్తుంది. లీగ్ భాగస్వామ్యంతో క్రీడా ప్రేరణ, యూత్ ఎనర్జీ, స్టైల్ అన్నీ కలగలసిన కొత్త అనుభూతిని అందించడమే తమ లక్ష్యమని కంపెనీ తెలిపింది. యువతతో మమేకమవుతూ, దేశ వ్యాప్తంగా ఉన్న క్రీడాభిమానుల మనసుల్లో స్థానం సంపాదించాలన్నది ఈకెన్ ఉద్దేశం. ఈ సందర్భంలో పారగాన్ ఫుట్‌వేర్ మార్కెటింగ్ మరియు ఐటీ విభాగం ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సచిన్ జోసెఫ్ మాట్లాడుతూ, "ఈకెన్‌లో మేము ప్రతిరోజు శక్తివంతమైన, సులభమైన మరియు ఉత్సాహభరితమైన జీవనశైలిని ప్రోత్సహించాలనే నమ్మకంతో ముందుకు సాగుతున్నాం. మా ఉత్పత్తులు స్వేచ్ఛ, సౌకర్యం, శైలి కలయికకు ప్రతీక. వాలీబాల్ లాంటి పాపులర్ క్రీడతో మమేకమవడం ద్వారా మేము దేశంలోని ప్రతి క్రీడాభిమాని, యువతతో మరింతగా అనుబంధం ఏర్పరుచుకోవచ్చు. సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ద్వారా దేశవ్యాప్తంగా, అంతర్జాతీయ స్థాయిలో ఈ లీగ్ ప్రసారం కావడం వల్ల ఈకెన్ బ్రాండ్ మరింతగా గుర్తింపు పొందుతుంది. ఈ భాగస్వామ్యం ద్వారా మా విలువలను, ఫ్యాషన్ ఫిలాసఫీని కోట్లాది ప్రేక్షకుల దృష్టికి తీసుకెళ్లగలుగుతున్నందుకు మేము గర్విస్తున్నాం" అని పేర్కొన్నారు. స్కాపియా పవర్డ్ బై ఆర్ఆర్ కేబుల్ ప్రైమ్ వాలీబాల్ లీగ్ సీఈఓ జాయ్ భట్టాచార్య మాట్లాడుతూ, "భారత వాలీబాల్ చరిత్రలో నాలుగో సీజన్ అత్యంత భారీగా, అత్యంత ఉత్సాహంగా సాగబోతోంది. ఈ సీజన్‌లో ఈకెన్ లాంటి చురుకైన, ఆధునిక బ్రాండ్ చేరడం లీగ్‌కి మరింత విశ్వసనీయత, ఉత్సాహాన్ని తెచ్చింది. అభిమానులకు అద్భుతమైన క్రీడా అనుభూతిని అందించడమే కాకుండా, భారతదేశంలో వాలీబాల్ క్రీడ స్థాయిని అంతర్జాతీయ ప్రమాణాలకు చేర్చడం మా లక్ష్యం. ఈ భాగస్వామ్యం దిశగా ఒక పెద్ద అడుగు" అని తెలిపారు. ప్రైమ్ వాలీబాల్ లీగ్ ఇప్పటికే దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించగా, ఈ సీజన్ మరింత విస్తృత స్థాయిలో నిర్వహించబోతున్నారు. క్రీడా ప్రపంచంలో ఈకెన్ అడుగు పెట్టడం ఫ్యాషన్ మరియు ఫిట్‌నెస్ మధ్య ఉన్న బంధాన్ని గుర్తు చేస్తుంది. క్రీడా శక్తి, యువశక్తి, ఫ్యాషన్ శైలి అన్నీ కలసిన ఈ భాగస్వామ్యం వాలీబాల్ లీగ్ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లనుంది.

## నగరంలో సిసి కెమెరాల ప్రాజెక్టుకోసం రూ50లక్షల విరాళాన్ని నగర పోలీస్ కమీషనర్‌కు అందజేసిన ఎస్‌సిసిఎల్ కంపెనీ ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నగరంలో కమ్యూనిటీ సిసి కెమెరాలప్రాజెక్టుకోసం ఎన్‌సిసిఎల్ కంపెనీ సి.ఎం.డి. బాల్‌రామ్ సోమవారం ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్‌ను ఆయన కార్యాలయంలో కల్సి రూ.50లక్షల నగదు చెక్కును విరాళంగా అందజేసి తమ దానగుణాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ నగరంలో కమ్యూనిటీ సిసి కెమెరాల ఏర్పాటుకు మానవతాథక్పథంతో స్పందించినందుకు ప్రత్యేకంగా ఎస్.సి.సి.ఎల్ కంపెనీ యాజమాన్యానికి కృత జ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డి.సి.పి. శిల్పావల్లీ, సైఫాబాద్ డివిజన్ ఏ.సి.పి. సంజయ్‌కుమార్,నాంపల్లి ఇన్‌స్పెక్టర్ కె. నారాయణరెడ్డిలు పాల్గొన్నారు.

## పిల్లల బంగారు భవిష్యత్తుకు రెండు పల్స్ పోలియో చుక్కలు ఎంతో కీలకం–జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః 0–5 సంవత్సరాలలోపు చిన్నారుల బంగారు భవిష్యత్తుకు తల్లిదండ్రులు తగిన బాధ్యత తీసుకుని పల్స్ పోలియో చుక్కలను తప్పని సరిగ్గా వేయించి,పోలియో నిర్మూలనకు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అక్టోబరు,12వ తేదిన నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చేపట్టవల్సిన ఏర్పాట్లపై మెడికల్ ,విద్యాశాఖ, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు,స్వచ్ఛంధ సంస్థలు,విద్యుత్ తదితర శాఖలకు సంబంధించిన అధికారులు,జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారితోకల్సి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అక్టోబరు,12వ తేదిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అనుబంధ శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహారించాలన్నారు. చిన్నారులకు తప్పనిసరిగ్గా పల్స్ పోలియో చుక్కలను వేయించాలని, 12వ తేదిన బూత్‌లవద్ద మిస్ అయిన పిల్లలకోసం,వచ్చేనెల 13,14,15వ తేదిల్లో 5,600 బృదాలు ఇంటింటికి తిరిగి చుక్కలు వేస్తారన్నారు. జిల్లాలో సుమారు 0–5 సంవత్సరాల వయస్సుగల 5,17,238 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు సుమారు 2800 బూత్‌లు,43 ట్రాన్సిట్ పాయింట్,91 మొబైల్ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. పల్స్ పోలియో కార్యక్రమం ఆ రోజు ఉదయం 7.00 గ ంటలనుంచి ప్రారంభంఅయి,సాయంత్రం 6.00 గంటలవరకు పల్స్ పోలియో కేంద్రాలు పనిచేస్తాయని, ఆరోజున 164 హైరిస్క్ ఏరిఆయల్లో బూత్‌లను ఏర్పాటు చేయబడుతుందన్నారు. అందుకుగాను 11,566 సిబ్బందిని,11,200 మంది బూత్ సభ్యులు విధులు నిర్వహిస్తారని, ప్రధానంగా ఇటుక భట్టీలు,తాత్కలిక



శిబిరాలు,మార్కెట్లు, దేవాలయాలు,పార్కులు,జూ పార్కులాంటి రద్దీ ప్రాంతాల్లో 91 మొబైల్ బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి,ఐదు సంవత్సరాల చిన్నారులను గుర్తించి టీకాలు వేయుటకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.బస్టాండ్‌లలో, రైల్వే స్టేషన్లలో, మెట్రో స్టేషణ్లలో ట్రాన్సిట్ బూత్‌లను ఏర్పాటుచయేసి,11వ తేది అర్ధరాత్రినుంచి 14వ తేది అర్ధ రాత్రి వరకు నిరంతరంగా పనిచేస్తాయన్నారు. ఈ బృహత్తరమైన కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు,విద్యా శాఖ,విద్యుత్,స్వచ్ఛంధ సంస్థలు,మెడికల్ విద్యార్థులు, ఆశా వర్కర్లు,ప్రభుత్వ శాఖసిబ్బంది,మహిళా మండళ్లు,వాలంటీర్లు పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. వెంకటి, జిల్లా మాస్ మీడియా అధికారి డా. రాములు, ఇమ్యూనైజేషన్ అధికారి డా. శ్రీధర్, ఐ.ఎం.ఏ. అధ్యక్షులు ద్వారకారెడ్డి, ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షులు భీమ్‌రెడ్డి,సి.పి.ఓ.డా. సురేందర్, పి.డి. ఆశోక్ చక్రవర్తి,జిల్లా సంక్షేమ అధికారులు జి. ఆశన్న,కోటాజీ,ప్రవీణ్‌కుమార్, ఇలియాస్ అహ్మద్, జి.ఎం. పవన్‌కుమార్, సికింద్రాబాద్ ఎస్.హెచ్.ఓ. గణేష్, మినిటరి అధికారులు,బల్దియా అధికారులు, మెడికల్ అధికారులు,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొని బతుకమ్మ ఆటను ఆడిన నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సోమవారం హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ప్రత్యేకంగా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ పాల్గొని,మహిళా ఉద్యోగిణులతోకల్సి బతుకమ్మ ఆటను ఆడారు. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మేడంను ప్రత్యేకంగా,హైదరాబాద్ జిల్లా మహిళా ఉద్యోగిణులతరపున,జిల్లా సంఘం తరపును ధన్యవాదాలు తెలియజేశారు. ప్రారంభంలో వర్కల సత్యనారాయణ బతుకమ్మలను ప్రత్యేకంగా పూజించి, మహిళా ఉద్యోగిణులందరికి ప్రత్యేకంగా బతుకమ్మ పండుగ శుభకాంక్షలు తెలియజేశారు.

## మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. తోట అనూషను ఘనంగా సత్కరించిన నవరాత్రి ఉత్సవ సమితి ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రహీంపురా గౌండ్‌లో నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు ఆదివారం రాత్రి మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ తోట అనూషను ప్రత్యేకంగా శాలువాకప్పి,పగిడి ధరింపజేసి ఘనంగా సత్కరించి, బతుకమ్మ పండుగ,నవరాత్రి ఉత్సవాల శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్.ఐ. తోట అనూష మాట్లాడుతూ దేవి నవరాత్రి ఉత్సవాలను నిర్వాహకులు ఎంతో భక్తిభావంతో నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. నవరాత్రి ఉత్సవాలు స్థానికుల్లో మరింత భక్తిభావం పెంచేందుకు ఎంతో దోహదం చేస్తుందని,దుర్గామాత విగ్రహాల నిమజ్జనం కార్యక్రమాన్నికూడ ప్రశాంతంగా,భక్తియుతంగా నిర్వహించుకుని,అమ్మవారి ఆశీస్సులు అందుకోవాలని ఆమె సూచించారు. హైదరాబాద్ నగరం భిన్న మతాలకు,విభిన్న సంస్కృతులకు ప్రధాన కేంద్రంగా భాసిల్లడమేగాక, మతసామరస్యానికి మారుపేరుగా నిలుస్తుందని, మండప నిర్వాహకులుకూడా దుర్గామాత విగ్రహ నిమజ్జనంను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకకుని మతసామరస్యాన్ని చాటిచెప్పాలని ఆమె కోరారు. ప్రారంభంలో ఎస్.ఐ. తోట అనూష ప్రత్యేకంగా అమ్మవారి బతుకమ్మలను,శ్రీదుర్గామాత విగ్రహానికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి,మహిళలందరికి బతుకమ్మ పండుగ శుభకాంక్షలు తెలియజేశారు.

## బతుకమ్మ వేడుకల్లో ఆకట్టుకున్న చిన్నారులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పువ్వులను పువ్వులతోనే పూజిస్తూ ప్రకృతిని గౌరీ మాతగా ఆరాధించే అతిపెద్ద తెలంగాణ పండగ బతుకమ్మ పండుగ. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకల్లో భాగంగా ఓల్డ్ బోయిన్ పల్లి సీతారాంపురం సాయిబాబాకాలనీలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలను స్థానిక కాలనీ వాసులు ఘనంగా నిర్వహిం చారు. ఈ సద్దుల బతుకమ్మ వేడుకల్లో మహిళలు, చిన్నారులు భారీ సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పాటలను ఆడి పాడారు. ఈ వేడుకల్లో హర్షిణి, తేజస్విని లతో పాటు పలువురు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడంతో అందరిని ఆకట్టుకున్నారు. చిన్ననాటి నుండే తెలుగుతనం ఉట్టిపడేలా... మన సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా... చిట్టి పొట్టి చేతులతో బతుకమ్మ ఆడుతూ చూపరులను ఆకట్టుకున్నారు. చిన్నారులకు చిన్ననాటి నుండే మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడం వల్ల సంస్కృతిని భావితరాలకు అందిస్తారనడంలో సందేహం లేదు. బతుకమ్మలను నిమజ్జనం చేసిన తర్వాత కూడా అర్ధరాత్రి వరకు ఇక్కడ బతుకమ్మ వేడుకలు జరుపుకోవడం విశేషం.ఈ వేడుకల్లో మహిళలకు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# పండగ పూట విషాదం

**- బతుకమ్మ పూల కోసం వెళ్తూ సెప్టిక్ ట్యాంక్ లో పడి వ్యక్తి మృతి**

**- హయత్ నగర్ కమర్షియల్ టాక్స్ కాలనీలో ఘటన**





హయత్ నగర్, మేజర్ న్యూస్: పండుగ పూట హయత్ నగర్ లో విషాదం నెలకొన్నది. డివిజన్ పరిధిలోని కమర్షియల్ టాక్స్ కాలనీలో ఉంటున్నారు అశోక్ రెడ్డి (50) అనే వ్యక్తి సోమవారం బతుకమ్మ పూల కోసం వెళ్తూ సెప్టిక్ ట్యాంకులు పడి మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం షేర్గూడాకు చెందిన అశోక్ రెడ్డి కొన్ని ఏళ్లుగా హయత్ నగర్ లోని కమర్షియల్ టాక్స్ కాలనీలో నివాసం ఉంటున్నారు. సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా సోమవారం బతుకమ్మ పూల కోసం బయటకు వెళ్ళగా సమీపంలో ఉన్న సెప్టిక్ ట్యాంక్ మూత తెరిచి ఉండడాన్ని గమనించకపోవడంతో అందులో పడి మృతి చెందాడు. ఎంతకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికి, సెప్టిక్ ట్యాంక్ లో చూడగా మృతదేహం కనిపించింది. దీంతో మృతదేహాన్ని వెలికి తీశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. కాగా, రెండు సంవత్సరాలుగా డ్రైనేజీ ఏర్పాటు చేయాలని స్థానికులు అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదు. దీంతో అశోక్ రెడ్డి మృతికి కారణం అధికారులేనని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

# అధికారుల నిర్లక్ష్యం వల్ల ఓ నిండు ప్రాణం బలైంది

## - కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి





హయత్ నగర్, మేజర్ న్యూస్: అధికారుల నిర్లక్ష్యంతోనే నిండు ప్రాణం బలైందని హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆరోపించారు. హయత్ నగర్ డివిజన్లోని కమర్షియల్ టాక్స్ కాలనీవాసులు భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ అవుట్ లేనందు వల్ల కాలనీవాసులు నిర్మించుకున్నా, సెప్టిక్ ట్యాంక్ లో సురుకంటి అశోక్ రెడ్డి అనే వ్యక్తి పడి మృతి చెందాడనే సమాచారం రావడంతో హుటాహుటిన ఘటన స్థలాన్ని పరిశీలించిన డివిజన్ కార్పొరేటర్, వెంటనే పోలీస్ శాఖ, జలమండలి, టిఆర్ఎస్ అధికారులకు సమాచారాన్ని ఇచ్చి సెప్టిక్ ట్యాంక్ లో ఉన్నటువంటి అశోక్ రెడ్డి మృతదేహాన్ని వెలికి తీయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కేవలం జలమండలి అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈరోజు ఒక నిండు ప్రాణం బలైందని, బతుకమ్మ పండుగ సందర్భంగా వారి ఇంట్లో ఉన్నటువంటి ఆడబిడ్డలకు బతుకమ్మ పువ్వులను తీసుకువస్తానని చెప్పి వచ్చి కేవలం జలమండలి అధికారుల నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణాన్ని కోల్పోవడం జరిగిందని ఆరోపించారు. కార్పొరేటర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించి గడిచిన నాలుగున్నర సంవత్సరాలుగా హయత్ నగర్ డివిజన్లోని కమర్షియల్ టాక్స్ కాలనీలో భూగర్భ డ్రైనేజ్ అవుట్ లైన్ పైప్ లైన్ నిర్మాణం కోసం అధికారులకు ఎన్నోసార్లు విన్నవించుకున్న ఇప్పటికి కూడా అవుట్ లెట్ పైప్ లైన్ నిర్మాణం చేపట్టకపోవడం వల్లనే ఓ వ్యక్తి మరణించడం జరిగింది, ఘటనకి సంబంధించి పూర్తి బాధ్యత జలమండలి అధికారులే వహించాలన్నారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాలుగా జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ నుండి మేనేజర్ వరకు ఇట్టి సమస్యపై



ఎన్నోసార్లు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, కానీ అధికారులు సమస్యల పట్ల సరైన సమయంలో స్పందించకపోవడం వలన అమాయక ప్రజలు ఇలా భూగర్భ డ్రైనేజ్, వరద నీటి కాలువల్లో పడి మరణించడం జరుగుతుందని వారు తెలుపుతూ అధికారులు ఇప్పటికైనా ప్రజా సమస్యలపై చురుకుగా ఉంటూ వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు







హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం లోని హయత్ నగర్, మనసురాబాద్, నాగోల్ డివిజన్ల పరిధిలో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. ఆయా కాలనీల్లోని వాడలన్నీ పూలవనాలుగా మారాయి. మహిళలు, యువతులు, చిన్నారుల ఉయ్యాల పాటలతో సందడి నెలకొన్నది. ఈ నెల 21న ఎంగిలిపూలతో మొదలైన బతుకమ్మ సంబురాలు సద్దులతో ముగిశాయి. చిన్నా పెద్ద తేడా లేకుండా పాల్గొన్నారు. పాటకు తగ్గట్లుగా చప్పట్లు చరుస్తూ ఆటలాడారు. ఆయా డివిజన్లో పరిధిలో పలుచోట్ల నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కేపి సేవలు సమాజానికి ఎంతో అవసరం

## జర్నలిస్టుల శ్రేయస్సు కోసం కృషిచేయాలి : షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 29): సమాజానికి జర్నలిస్టు కేపి సేవలు ఎంతో అవసరమని, నవ సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర క్రియాశీలకమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సీనియర్ జర్నలిస్టు ఖాజాపాషా కేపిని కోరారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్‌కు జర్నలిస్టు కేపి ఎన్నికైన నేపథ్యంలో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నాయకులతో కలసి జర్నలిస్టు కేపిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టుగా కేపి ఎన్నో సంవత్సరాలుగా సమాజానికి సేవలు అందిస్తున్నారని, ప్రజా సమస్యల వెలికితీత,పరిష్కార మార్గాలతో పాటుగా స్వచ్చంద సేవా కార్యక్రమాలు చేయడం గొప్ప విషయమన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అదిరోహించి జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషిచేయాలని కోరారు. జర్నలిస్టులకు పూర్తి అండగా నిలవాలని కోరారు. తాను కూడా జర్నలిస్టులకు మద్దతుగా నిలుస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గిరిజన ఆదివాసీ రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు,మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, నందిగామ మండల పార్టీ అధ్యక్షులు జంగా నర్సింహ యాదవ్, వెలిజర్ల సీనియర్ నాయకులు వాడ్యాల నర్సింహ రెడ్డి, సీనియర్ నాయకులు అగ్గనూరి బస్వం,



జమృద్ ఖాన్, దళిత సంఘం నాయకులు జాంగారి రవి తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడానైపుణ్యాలు పెంపొందించుకోవాలి




కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 29): యువత క్రీడానైపుణ్యాలు పెంపొందించుకోవాలని ముఖ్యఅతిథులు సూచించారు. మండల పరిధిలోని కొత్తూర్‌లో ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో స్వర్గీయ దయ్యాల రాజు జ్ఞాపకార్ధకంగా వాలీబాల్ క్రీడలు సీజన్-3 ముగిసాయి. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. క్రీడాకారులుగా రాణించడానికి యువతకు సహయ సహ కారాలు అందిస్తామని తెలిపారు. క్రమశిక్షణతో మెలగాలని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. క్రీడాకారులకు మీగడ శ్రీకాంత్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో దయ్యాల శ్రీను,కాకర్ల భూపాల్, సాతూరి వినోద్ కుమార్, పెరుమల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలన్ని ఒకే విధంగా జరగాలి

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 29)ః స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన అమలు చేయడం సరైంది కాదని బీజేపీ యువనేత డా.మల్గారి వైభవ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరికంటే ఎక్కువ పిల్లలుంటే అనర్హుల నిబంధన సరైంది కాదని, కేవలం స్థానిక సంస్థల ఎన్నికలైన సర్పంచ్, ఎంపీ టీసీ, జడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మెన్ల ఎన్నికలకు మాత్రమే పరిమితం చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని హిందు సమాజానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. 1995 నుంచి అమల్లోకి వచ్చిన ఈ నిబంధన వల్ల అనేక మంది అర్హులైన అభ్యర్థులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కోల్పోతున్నారని, ఇది ప్రజాస్వామ్యస్పూర్తికి విరుద్ధమన్నారు. ఈ నిబంధనను బీఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీల నుంచి రద్దు చేసిందని ఈసందర్భంగా గుర్తు చేశారు. పట్నులల్లో మున్సిపాలిటీలకు వర్తించకపోవడం అన్యాయమన్నారు. ఈ నిబంధనను కొనసాగించాలంటే స్థానిక సంస్థల ఎన్నికలకు మాత్రమే కాకుండా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, పార్లమెంట్ ఎన్నికలకు కూడా వర్తించాలన్నారు. లేకపోతే అన్ని ఎన్నికలు ఒకే విధంగా ఉండాలన్నారు. గ్రామాల్లో అధిక జనాభా కలిగిన హిందూ సమాజం నష్టపోతుందన్నారు. ఇటీవల మంత్రి సీతక్క ఈ నిబంధనను రద్దు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ నిబంధనను ఇప్పటికే రద్దు చేసిన విషయం అందరికి తెలిసిందేనన్నారు. తెలంగాణ ప్రభుత్వం పునరాలోచన చేసి నిబంధన రద్దు చేయాలని,అన్ని ఎన్నికలు ఒకే విధంగా వర్తింపజేయాలని, ప్రజాస్వామ్యంలో సమానత్వం కోసం ఇది తప్పనిసరి అని డిమాండ్ చేశారు.

# లేమూరులో ఉచిత పశువైద్య శిబిరం

★రేబిస్ వ్యాధి నివారణపై అవగాహణ, పెంపుడు కుక్కలకు టీకాలు



కందుకూరు,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29): మండలంలోని లేమూరులో ప్రాథమిక పశువైద్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత పశువైద్య శిభిరం నిర్వహించారు.ఇట్టి శిభిరంలో 56 పశువులకు చికిత్స అందించడంతో పాటు పెంపుడు కుక్కలకు రేబీస్ టీకాలు వేసి చికిత్స అందించారు. ఈసందర్భంగా ప్రజలకు రేబిస్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని, పశువుల సంరక్షణలో జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ షాహిన్‌షేక్, డాక్టర్ ఎం.దీప్తి, డాక్టర్ సంధ్యారాణి, జంగయ్య, రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.